Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 201 విశాఖపట్నం, 23 మే 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నూతన నేర చట్టాలపై వార్తాలాప్ సమీక్ష




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం. ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి.

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి, 1860 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 లను రీప్లేస్ చేయనున్నాయి. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది.

ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం కంటే బాధితులకు న్యాయం అందించడం పైనే దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది.

ఈ వర్క్‌షాప్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన తన పరిచయ సందేశంలో, పత్రికా సమాచార కార్యాలయం మరియు ప్రభుత్వానికి సంబంధించిన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించడంలో దాని పాత్రను సంక్షిప్తంగా పరిచయం చేశారు. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించ డానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ (రిటైర్డ్), మరియు మాజీ ఐజి ఆఫ్ పోలీస్ అయిన ఇ.దామోదర్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ సవరించిన క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఆయన క్లుప్తంగా అందరికీ వివరించారు. తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడం ప్రభుత్వం చేసిన మంచి ప్రారంభమని ఆయన అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న కమ్యూనిటీ సర్వీస్ శిక్షలు మనకు ఇంతకు ముందు పూర్తిగా తెలియనివి. కొత్త చట్టాల వర్తింపు మరియు నేరాలు మరియు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై "జోన్ వారీ" విధానంలో న్యాయవ్యవస్థ మరియు పోలీసు శాఖలకు చెందిన పలువురు అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా. నందిని సి.పి., మహిళలు మరియు పిల్లల పై జరుగుతున్న నేరాలు, వాటి దర్యాప్తు ప్రక్రియ, ఎఫ్ఐఆర్‌లు మరియు ఇతర ఫిర్యాదుల ద్వారా నేరాల నమోదు, అరెస్టులు మరియు కస్టడీ, బెయిల్, శిక్షకు సంబంధించిన విధానం, బాధితులు, ప్రకటిత నేరస్థుల పాత్ర గురించి హైలైట్ చేసి మాట్లాడారు. ఈ క్రమంలోనే డిజిటల్ మరియు ఎలక్ట్రానిక్ సాక్ష్యాలు అలాగే కంప్యూటర్ మరియు కమ్యూనికేషన్ పరికరాల యొక్క ప్రధాన అంశాలలో, నేరాన్ని నిర్ణయించే సమయంలో మరియు రుజువుల ప్రమాణంగా తీర్పును ఆమోదించే సమయంలో ఒప్పుకోలు రికార్డ్ చేయడంతో పాటు ఇది చాలా ప్రాధాన్యతనిస్తుంది అని అన్నారు. భారతీయ సాక్ష్య అధినీయం, దీని పూర్వ సంస్కరణ భారతీయ సాక్ష్యాధారాల చట్టం గురించి నొక్కిచెప్పిన డాక్టర్ నందిని, కొత్త క్రిమినల్ చట్టాల ప్రవేశంతో మారిన దృష్టాంతంలో ప్రాదేశిక మరియు ఎక్స్‌ట్రాటెరిటోరియల్ స్వభావం యొక్క సాక్ష్యాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

## వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్


ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

హైదరాబాద్: ఈవీఎంను ధ్వంసం చేసి, హింసాత్మక ఘటనలకు పాల్పడిన కేసులో మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపం లోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇస్నాపూర్ లోకేషన్ గురించి మాచర్ల పోలీసులు.. పటాన్‌చెరు పోలీసుల సహకారం తీసుకుని నిందితుడిని అదుపు లోకి తీసుకోగలిగారు.

పోలింగ్ రోజు మాచర్ల అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎంను ధ్వంసం చేసిన ఎమ్మెల్యేపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ

(మిగతా 2లో)

## కూటమి గెలుపుపై నేతల ధీమా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కూటమిదే గెలుపని సర్వేలన్నీ చెబుతున్నాయని తెదేపా నేత గంటా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో నిర్వహించిన తెదేపా నేతల మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 9న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

రాష్ట్రంలో అన్ని శాఖలు పడకేశాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. "ఎన్ని సీట్లు వస్తున్నాయో జగన్ చెబితే ఐప్యాక్ టీమ్ చప్పట్లు కొడుతోంది. ఎన్నిసీట్లు వస్తాయో చెప్పాల్సింది ఐప్యాక్ టీమ్ కదా? వైద్య శాఖ అనారోగ్య స్థితిలో ఉంది. వైకాపా నేతల మాదిరిగా నేను అవినీతి చేయలేదు. వైకాపా నేతల ఆరోపణలపై నెల్లూరులో సమాధానం చెబుతా" అని సోమిరెడ్డి తెలిపారు.

ఈవీఎంల ధ్వంసంపై పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కఠినంగా శిక్షించాలని రఘురామకృష్ణరాజు డిమాండ్ చేశారు. జూన్ 4 తర్వాత వైకాపా పని అయిపోతుందని జోస్యం చెప్పారు. ఆ పార్టీ దారుణ పరాజయాన్ని

(మిగతా 2లో)


## జాతీయ భద్రతతో రాజీనా?.. దీదీపై అమిత్‌షా నిప్పులు



ఓటు బ్యాంకు కోసం జాతీయ భద్రతతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీపడుతున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతించడం ద్వారా ఆమె పాపానికి పాల్పడుతున్నారని అన్నారు. పశ్చిమబెంగాల్ చొరబాటుదారులకు స్వర్గధామంలా మారడం వల్ల ఆ ప్రభావం రాష్ట్రంపైనే కాకుండా యావద్దేశం పైన పడుతుందని చెప్పారు. ఈస్ట్ మిడ్నాపూర్‌లోని కాంతిలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, రాష్ట్రంలోని 42 లోక్‌సభ సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుంటే తృణమూల్ కాంగ్రెస్ బీటలు వారుతుందని, రాష్ట్రంలో మమతా బెనర్జీ పాలనను సాగనంపేందుకు ఇది సంకేతమవుతుందని అన్నారు.

రామకృష్ణ మిషన్ మరియు భారత్ సేవాశ్రమ సంఘానికి చెందిన కొందరు సన్యాసులు ఢిల్లీలో బీజేపీ నాయకుల ప్రభావంతో పనిచేస్తున్నారని మమతా బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా తోసిపుచ్చారు. సేవకు-నైతికతకు కట్టుబడిన సంస్థలను టీఎంసీ తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బెదిరిస్తోందని అన్నారు. భారత్ సేవాశ్రమ్ సంఘ లేకుంటే బంగ్లాదేశ్‌లో ఒక భాగంగానే పశ్చిమబెంగాల్

(మిగతా 2లో)



## సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్ని వర్గాల ప్రజల సమష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ సాధ్యమవుతుందని, తద్వారా 2030 నాటికి అన్ని రంగాలకు సుస్థిరమైన పర్యాణాభివృద్ధి ఫలాలు అందుతాయని, ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ బయో డైవర్శిటీ బోర్డు తీవ్ర కృషి చేస్తోందని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు చిరంజీవి చౌదరి (ఐ.ఎఫ్.ఎస్) పేర్కొన్నారు. సుస్థిర పద్దతిలో ప్రయోజనాలు అందించేందుకు, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాయుత చర్యలతో ముందుకెళుతోందని ఉద్ఘాటించారు. 1. జీవ వైవిధ్య పరిరక్షణ, 2. జీవ వనరుల స్థిరమైన వినియోగం, 3. అన్ని వాటాదారుల మధ్య జీవ వనరుల న్యాయమైన, సమానమైన భాగస్వామ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు నిర్దేశించుకుందన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏయూ కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు అన్ని స్థానిక సంస్థల స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీల ద్వారా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. జాతీయ స్థాయిలో- జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, రాష్ట్ర స్థాయిలో - ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు, స్థానిక స్థాయిలో - బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీలు పని చేస్తున్నాయని వివరించారు. జీవవైవిధ్య పరిరక్షణ ఆవశ్యకత, స్థిరమైన వినియోగంపై అవగాహన పెంచడానికి ప్రజలు, విద్యార్థులు, వివిధ వర్గాల వారి ప్రమేయం, భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం మే 22న జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. "ప్రణాళికలో భాగస్వామ్యం అవ్వండి" అనే అంశం ఆధారంగా ఈ సంవత్సరం రెండు రోజుల జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.

వేగవంతంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులు ఇతర పరిస్థితుల ప్రభావం జీవ వైవిధ్యంపై ఉందని, దానిని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుత చర్యలకు రంగం సిద్ధం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు సుస్థిర ప్రయోజనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి వెల్లడించారు. సంప్రదాయ జ్ఞానం... ఆధునికతకు అనుసంధానం కావాల్సిన ఆవశ్యకత ఉందని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఖానీ గిరిజన తెగ ప్రజలు అందించిన సంప్రదాయ జ్ఞానం ఆధునికతను సంతరించుకొని క్రీడా రంగంలో ఎంతో మందికి ఉపయోగపడుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీవ వైవిధ్యం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ద్వారా ఆహార భద్రత కళ సాకారమవుతుందని పేర్కొన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణ, ఇతర లక్ష్యాల సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో... సరికొత్త సంస్కరణలతో కూడిన విధి విధానాలు కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యా రంగంలో కూడా మరిన్ని సంస్కరణలు రావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. జీవ వైవిధ్యంలో విశాఖపట్టణం ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుందని, ఇక్కడ ఎన్నో అవకాశాలు, సహజ వనరులు ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి చిరంజీవి చౌదరి వివరించారు.

**50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏయూలో బయో డైవర్సిటీ పార్కు : ఏయూ వీసీ**

రాబోయే 50 ఏళ్లలో సమాజంలోని అన్ని రంగాల, వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏయూ ప్రధాన కేంద్రంగా బయో డైవర్సిటీ పార్కును నెలకొల్పుతున్నామని ఆ దిశగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని ఆంధ్రా యూనివర్శిటీ వీసీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బోటనీ, జువాలజీ, మెరైన్ లివింగ్ డిపార్ట్మెంట్ల సహకారంతో

(మిగతా 2లో)

## ఆహ్వానం



ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువులు, విజయవాడ దరి గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో వేంచేసి యున్న భువనేశ్వరీ పీఠం యొక్క పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి వారు ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం విశాఖ నగరంలోని శంకర మఠం ఏసీ హాలు నందు అద్భుతమైన ప్రసంగం చేయనున్నారు.

విషయం

**దేవాలయం కేంద్రంగా ధార్మిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణ.**

ఈ సందర్భంగా శ్రీ స్వామి వారు దేవాలయాల లో ఆచరించవలసిన విధులు, విధానాలు, ఆచారాలు వంటి విలువైన విషయాలు వివరిస్తారు. ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి ఉపయోగపడే అనేక విశేషాలు స్వామి వారిని అడిగి తెలుసుకోవచ్చు.

**దేవాలయ నిర్వహణ కమిటీలవారు, అర్చకులు, ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వారికి మా ప్రత్యేక ఆహ్వానం.**

కార్యక్రమ వివరాలు:

**తేదీ 26-5-2024. ఆదివారం**

వేదిక: శ్రీ శంకర మఠం
ద్వారకా నగర్, విశాఖపట్నం.
సభ ప్రారంభం: ఉదయం 9 గంటలకు.
ప్రశ్నోత్తరాలు: 12 గంటలకు.
**శ్రీ స్వామి వారికి పౌర సన్మానం: 12.30 లకు.**
వివరములకు: శ్రీ కమలానంద భారతి స్వామి వారి భక్త బృందం, విశాఖపట్నం.
ఫోన్: 93939 49345.

# విశాఖ సమాచారమ్

గురువారం 23-05-2024


## అనుసరణీయులు బాదంపూడి వెంకయ్య

అది 1944 ప్రాంతం, మద్రాసు పట్టణంలో పరమాచార్యుల వారి సమక్షంలో మహా పండితులతో విద్వత్ సభ సాగుతోంది. అకస్మాత్తుగా ఒక పంతొమ్మిది ఏళ్ల యువకుడు లేచి, పండితులు చర్చిస్తున్న విషయం లో కొన్ని లోపాలపై వివరించటం మొదలుపెట్టాడు. కాస్త పండితుల అహం దెబ్బతిని మీసం కూడా రాలేదు నువ్వేమిట్రా మాతో ఈ తర్కం అంటూ ఒక్కొక్కరూ తలోరకం గా ఈ యువకుడిని మందలించటం మొదలుపెట్టారు. ఈ కుర్రవాడు కూడా తర్కం లో ఎక్కడా తగ్గటం లేదు. కాసేపటికి పరమాచార్యుల వారు, అబ్బీ నువ్వు చెబుతున్న విషయానికి సాధికారత ఏమిటి, నిరూపణ ఎలా చెయ్యగలవు అని ప్రశ్నించగా ఈ యువకుడు తండ్రీ మద్రాసు కన్నేమరా లైబ్రరీ లో ఫలానా గదిలో, ఫలానా చోటున ఉన్న గ్రంధాలలో ఉందని చెప్పగా స్వామి వారు నడుస్తున్న అంశం మీద చర్చకు విరామం ఇచ్చి తన అనుచరులని పంపి పుస్తకాలు తెప్పిస్తారు.

కాసేపటికి పుస్తకాలు రాగా, ఆ యువకుడు స్వామి వారి ఆదేశం పై ఆ పుస్తకాలలో ఉన్న ప్రామాణికాలని చూపించి దానర్థం కూడా స్వామి వారి సమక్షం లో వివరించగా పండితులు విషయాన్ని అంగీకరించి శాంతం వహించడంతో తర్కం ముగుస్తుంది.

కాసేపటికి ఈ యువకుడికి స్వామి వారినుంచి ఏకాంత దర్శనానికి పిలుపురాగా స్వామి వారు ఎంతో ప్రేమగా నాయనా ఉదయం నువ్వు ఉటంకించిన విషయం సహేతుకమైనది అని నాకు తెలిసు కానీ పెద్ద వారితో తర్కం చేసినప్పుడు ప్రామాణికం ఉండాలని ఆ పుస్తకాలు తెప్పించాను. ఎక్కడవాడివి, విద్యాభ్యాసం వివరాలు కుటుంబ నేపథ్యం, అన్ని అడగ్గా, మొదటిసారు స్వామి వారిని దర్శించుకుంటున్న ఈ యువకుడు మాది గోదావరి తీర ప్రాంతం లో జీడిగుంట అని చెప్పగా స్వామి వారు జటాయువు గుంటనా అని అడుగుతారు. రావణాసురుడు దుర్మార్గానికి బలి అయ్యి గాయాలతో జటాయువు కింద పడగా పెద్ద గుంట అయిన ప్రదేశం అది. జటాయువు గుంట కాలప్రమేణా జీడిగుంట అయిందని ఆ స్థల చరిత్ర. స్వామి వారు అదే విషయం ఈ ప్రశ్న ద్వారా స్థలవైశిష్ట్యాన్ని తలుచుకోవటం దీని ఆంతర్యం గా చూడాలి. స్వామి వారు ఈ యువకుడికి తదుపరి సాధనా మార్గాన్ని, అమూల్యమైన ఆధ్యాత్మిక విషయాలు, రహస్యాల్ని అనుగ్రహిస్తారు. పరమాచార్యుల వారికి చివరిదాకా ఈ యువకుడంటే అపారమైన పుత్రవాత్సల్యం ఉండేది. మనకి తెలియని వారి వారి మాధ్యమాలలో తరచూ సంభాషించుకుంటూనే ఉండే వారు.

ఈ యువకుడు ఎవరో కాదు, ఎనిమిదో ఏటనే శివసాక్షాత్కారం పొంది, 18 వ ఏట లోపలనే చతుర్వేదాలని, వేదాంగాలని అవపోశనబట్టి, ఛందస్సు, మీమాంస, నిరుక్తం, జ్యోతిషం ఆయుర్వేదాలలో, ఇంకా చాలా విద్యలలో దిట్ట అయిన బ్రహ్మశ్రీ డాక్టర్ బాదంపూడి వెంకయ్య గురుదేవులు. ఎంతో మందికి వారిసమస్యలకి వారి తపశక్తి ద్వారా, అలాగే ఆయుర్వేదం ద్వారా వారు 2001 లో సిద్ధి పొందేవరకు కనికరిస్తూనే ఉన్నారు. గాయత్రి అమ్మవారు ఎప్పుడూ వెంకయ్య గురుదేవులతోనే ఉండేది. ఇప్పటికీ వారిభక్తులని వారు కనిపెట్టుకునే ఉన్నారు. పరమేశ్వరుని ఆదేశం పైన ఎటువంటి దేవాలయం లేని ఊనగట్ల అనే ఊరిలో గాయత్రీ పీఠం స్థాపించి సుమారు 40 ఏళ్ల పై చిలుకు ఉండి, తర్వాత నిడదవోలు లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు వెంకయ్య గురుదేవులు.

వీరే మా ప్రత్యక్ష గురువులు, మాకు ఆధ్యాత్మిక బీజాలు పడటానికి ముఖ్య కారకులు. పదిహేను ఏళ్ళు వచ్చేవరకు అధిక సమయం తాతయ్యగారూ అంటూ వారు చెప్పే ఎన్నో విషయాలు వింటూ పెరగటం మా అదృష్టం. ఇప్పటికీ మమ్మల్ని కరుణిస్తూ సన్మార్గం లో ముందుకు వెళ్ళటానికి మా చిన్నప్పుడు పట్టుకున్న చెయ్యి వదల్లేదు. బుద్ధి కూడని విషయాల వైపు మనకి తెలియకుండానే వెళ్తుంటే, ఏదో మార్గం లో మొట్టికాయలు కూడా పడుతూఉండటం కూడా వారి కరుణే.

అప్పట్లో ఏ మాధ్యమాలు అంతగా లేని సమయం లో శ్రోత్రియ కుటుంబాలకి తప్పితే లౌకికం గా జీవించే మాబోటి వాళ్ళకి పరమాచార్యులని పరిచయం చేసి, "వారే పరమేశ్వరుడు రా వారిని తలుచుకుంటే జయం" అని చెబుతూ ఉండేవారు. పరమాచార్యుల విషయాలు చెబుతూ ఉంటే వెంకయ్య గురుదేవులు కళ్ళలో ఆనందం, తన్మయత్వం ఇంకా మాకు గుర్తే. మా జీవితాలలో నడిచేదేవుడి ని మా చిన్నప్పుడే పరిచయం చేయటం మా అదృష్టం.

అపార కరుణాసింధుం జ్ఞానదం శాంతరూపిణం చంద్రశేఖర గురుం ప్రణమామి ముదావహం.

## హేమంత్ సొరేన్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



రాంచీ: జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సొరేన్‌కు షాక్ తగిలింది. లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ దాఖలు చేయాలని కోరుతూ హేమంత్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. ట్రయల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి మధ్యంతర బెయిల్ ఎలా మంజూరు చేయగలమని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. సొరేన్‌కు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది.

## సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావుకు 14 రోజుల రిమాండ్





ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ టి.ఎస్.ఉమామహేశ్వరరావును అరెస్టు చేసిన అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఉమామహేశ్వరరావును చంచల్‌గూడ జైలుకు తరలించారు.

మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని ఏసీపీ ఇంటికి చేరుకున్న ఏసీబీ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 14 చోట్ల ఏకకాలంలో మరిన్ని బఅందాలు సోదాలు జరిపాయి. ఉమామహేశ్వరరావు సోదరుడితోపాటు బంధువులు, సన్నిహితుల ఇళ్లలోనూ ఇవి కొనసాగాయి. సోదాల్లో భారీగా రూ.500 నోట్ల కట్టలను, ఆభరణాలను, 17 ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తుల పత్రాలను గుర్తించారు. ఇప్పటివరకు విశ్లేషించిన సమాచారం మేరకు ఆదాయానికి మించిన ఆస్తుల విలువ రూ.3.46 కోట్ల వరకు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రెట్టింపు ఉంటుందని భావిస్తున్నారు.

## రైల్వే అధికారులు త్వరగా కోచ్‌లను మార్చారు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జన్మభూమి ఎక్స్‌ప్రెస్ టెక్నికల్ సమస్యను పరిష్కరించడానికి 12805 విశాఖపట్నం-లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లోని ఎం-1, డి-1 కోచ్‌లలో సాంకేతిక లోపం తలెత్తడంతో వాల్టెయిర్ డివిజన్ అధికారులు వేగంగా స్పందించారు. సమాచారం అందుకున్న డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సౌరభ్ ప్రసాద్ వెంటనే విమానంలోని ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి ప్రభావితమైన కోచ్‌లను మార్చాలని ఆదేశాలు జారీ చేశారు.

రెండు కోచ్‌ల రీప్లేస్‌మెంట్ సమర్థవంతంగా జరిగింది, రైలు 09:30 గంటలకు తన గమ్యస్థానానికి తన ప్రయాణాన్ని పునఃప్రారంభించటానికి వీలు కల్పించింది, దీని కారణంగా రైలు సుమారు 3 గంటలు ఆలస్యమైంది. విద్యుత్ కనెక్షన్ కప్లర్‌లో లోపాన్ని సాంకేతిక సిబ్బంది గుర్తించిన వెంటనే రైలు బయలుదేరే ముందు స్టేషన్‌లో నిలిపివేశారు. కోచ్ డిపో నుంచి స్పేర్ కోచ్ లను తెప్పించి వాటిని మార్చారు.

ప్రయాణీకుల భద్రత మరియు సౌలభ్యం మా అత్యంత ప్రాధాన్యతగా ఉంటుందని, ప్రయాణ సమయంలో తలెత్తే ఏవైనా సాంకేతిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి ప్రయత్నం జరుగుతుందని డిఆర్‌ఎం తెలిపారు.

## తెలగా సేవా సంఘము అధ్యక్షునిగా రంగూరి సీతారాం దొర



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): చిట్టివలస తెలగా సేవా సంఘము నూతన అధ్యక్షునిగా రంగూరి సీతారాం దొర ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. భీమిలి జోన్ చిట్టివలస లో సంఘ కార్యాలయం బుధవారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికలో అధ్యక్షునిగా రంగూరి సీతారాం దొర( రాంబాబు), కార్యదర్శి గా నార్ల వాసు, సంయుక్త కార్యదర్శి గా తమ్మిన సూర్య ప్రకాష్ తదితర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమం ను అల్లు బాబురావు నిర్వహించారు. కార్యక్రమం లో సుంకర రాం ప్రసాద్, రంగూరి రామ్ కుమార్, నక్కాన గోవింద్, రంగూరి సాధు సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి ఆర్ టి సి కాంప్లెక్స్ కు శంకుస్థాపన

### అయినానెరవేరని ప్రజల ఆకాంక్ష - నవ్వి పోదురు గాక మాకేమిటి అన్నట్లు ఉంది పాలకుల తీరు



2018లో గంటా శ్రీనివాసరావు హయాంలో



2024లో అవంతి శ్రీనివాసరావు హయాంలో

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం తగరపువలస లో సాకరం కాని ఆర్ టి సి కాంప్లెక్స్. సుదీర్ఘ కాలం ప్రజల అకాంక్ష అయిన ఆర్ టి సి కాంప్లెక్స్ 2005 లోశంకుస్థాపన మొదలు పెట్టి తరువాత 2014,2024 ఇలా ముచ్చటగా మూడు సార్లు జరిగింది. కాని అది పాలకుల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల నేటికి నెరవేరలేదు. 2005 మే 5 న అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి నగరబాట కార్యక్రమం లో భాగం గా తగరపువలస వచ్చి చిట్టివలస బంతాట మైదానం ఎదురుగా గల ఖాళీ స్థలం లో ఆర్ టి సి కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.కార్యక్రమం లో అప్పటి భీమిలి ఎం ఆల్ ఏ కర్రి సీతారాం, వాణిజ్య పన్నుల శాఖా మంత్రి కొణతాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అయితే ఆ స్థలం చిట్టివలస జ్యూట్ మిల్ కు చెందిందని తెలుసుకొన్న పాలకులు ఖంగు తిన్నారు. ఈ సందర్భం గా మంత్రి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఆ స్థలం ప్రభుత్వానిది అని భావించామని , కాని జ్యూట్ మిల్ దని తెలియక శంకస్థాపన చేశామని శెలవిస్తూ వేరే చోటలో ఆర్ టి సి కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేస్తామని చల్లగా జారుకొన్నారు . ఇక్కడ ఒకటి పాలకుల అవగాహన రాహిత్యం, మరొకటి ప్రజలను, ప్రయాణీకులను నమ్మించి మోసం చేయడం తో ఆర్ టి సి కాంప్లెక్స్ కల మొదటిసారిగా నెరవేరలేదు. ఇక రెండవ సారి 2018 లో తెలుగుదేశం ప్రభుత్వ హాయం లో అప్పటి భీమిలి ఎం ఆల్ ఏ, రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు 2018 డిసెంబర్ లో తగరపువలస శివాలయం ఎదురుగా గోస్తనీతీరాన్న సుమారు 7 కోట్ల రూపాయిల వ్యయం తో ఆర్ టి సి కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తగరపువలస లో ఆర్ టి సి బస్ డిపో, ఆర్ టి సి కాంప్లెక్స్ లు ఏక కాలం లో నిర్మితమై 6 నెలల్లో పూర్తవుతుందని స్పష్టం చేస్తూ భీమిలి ప్రజల చిరకాల వాంచ నెరవేబోతుందని అని ఆయన స్పష్టం చేసారు. అయితే 2019 లో ఎన్నికలు జరిగి వైసిపి ప్రభుత్వం రావడం తో అది కాస్త మూలపడింది.ఇది ఇలా ఉంటే 2009లో ప్రజారాజ్యం పార్టీ ఎం ఎల్ ఏ గాను,2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ ఏ గా గెలుపొందిన అవంతి శ్రీనివాసరావు వైసిపి ప్రభుత్వం లో మొదట్లో కొద్ది కాలం రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రిగా కూడా పని చేసిన అవంతి మాట్లాడుతూ భీమిలి అంటే తనకు ఇష్టమైన ప్రదేశం అని ఇక్కడ ప్రజలు తనను పూర్తిగా నమ్మారని వారి సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయం అని అంటూ గత ప్రభుత్వం తగరపువలస లో ఆర్ టి సి కాంప్లెక్స్ ను తేలేకపోయిందని, ఇక తాను తప్పక ఆర్ టి సి కాంప్లెక్స్ ను తెచ్చేస్తానని పలుకుతూ ప్రజలను పూర్తిగా నమ్మించేసారు. అలా 5 ఏళ్ల పదవీ కాలం పూర్తవుతున్న వరకుఆగి ఎన్నికలు వస్తున్నాయానే ఆలోచనతో హడావిడిగా 2024 మార్చి 2న (మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసిన స్థలం లోనే) మరలా అవంతి శ్రీనివాసరావు దివిస్ ఆర్థికసహాయం సుమారు 2 కోట్ల రూపాయిల వ్యయం తో ఆర్ టిసి కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసేసారు. ఇక తనదైన శైలి లో మాట్లాడుతూ గతం లో ఎవ్వరు చేయని విధం గా తాను ఆర్ టి సి కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసేశానని నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని, ఇక ప్రజలు, ప్రయాణీకులు బస్ లు ఎక్కేందుకు సిద్ధం గా ఉండాలని శెలవిచ్చారు.ఇలా ఆయన ప్రజలను నమ్మించి మోసం చేసారని అంటూ ఇక తగరపువలస కు ఆర్ టి సి కాంప్లెక్స్ అందని ద్రాక్షే అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . నియోజకవర్గం లో ముఖ్య కూడలి అయిన తగరపువలస కు ఆర్ టి సి కాంప్లెక్స్ నే తేలేని పాలకులు, ప్రజాప్రతినిధిలు మిగిలిన సమస్యలు ఏమి పరిష్కరిస్తారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. విశేషం ఏమిటంటే 2019 లో ఎన్నికలకు ముందు 2018 డిసెంబర్ లో అప్పటి భీమిలి ఎం ఎల్ ఏ, మంత్రి గంటా శ్రీనివాసరావు, అలాగే 2024 ఎన్నికలకు ముందు 2024 మార్చి లో ప్రస్తుత భీమిలి ఎం ఎల్ ఏ అవంతి శ్రీనివాసరావు ఒకే స్థలం లో ఆర్ టి సి కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసి ఇది జరగని మాట అని అనుకొన్నారేమో గాని చేతులు దులుపేసుకొన్నారు. ప్రజల చిర కాల వాంఛ మాత్రం నెరవేరలేదు. మరలా మే 13 ఎన్నికల సందర్భం గా ఎన్నికల ప్రచారం లో భాగం గా సదరు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాసరావు లు ఇద్దరూ మరలా పాత పాటేపాడుతూ తాము ఎం ఎల్ ఏ గా గెలిచిన తరువాత ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేస్తామని స్వర్గాన్నే మీ ముందుకు తీసుకువస్తామని మరలా పాడిందే పాట అన్నట్లు ప్రజలను మరో సారి మభ్య పెట్టారు. మరి ఈ సారి కూడా వారిద్దరిలో( గతం లో భీమిలి ఎం ఎల్ ఏ లు) ఒకరు ఎం ఎల్ ఏ గా అవ్వడం ఖాయం, ఇద్దరూ భీమిలి కి పాతవారే.) ఈ సారైనా ప్రధాన సమస్యలతో పాటు తగరపువలస లో ఆర్ టి సి కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి తమ చిత్తశుద్ధి ని నిరూపించుకొంటారో లేక గెలిచిన తరువాత నవ్వి పోదురు గాక మాకేమిటి అని ప్రజలను వారి సమస్యలను గాలికి వదిలేస్తారో వేచి చూడవలిసిందే.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

# ఇవి ఫైబర్ ఫుడ్స్




మనం తినే ఆహారాలు మన ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అందువల్ల, మనం తినే ఆహారం గురించి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. మాక్రోన్యూట్రియంట్స్ మీరు సరిగ్గా పనిచేయడానికి, శక్తిని సృష్టించడానికి మరియు వ్యాధులను నివారించడానికి మీ శరీరాన్ని తినడానికి అవసరమైన ఆహారాలు. అవి కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ మరియు ఫైబర్ కలిగి ఉంటాయి. అవన్నీ అవసరమయ్యేప్పటికీ, ఫైబర్ మీకు అవసరమైన ముఖ్యమైన మాక్రోనెన్యుట్రియేట్లలో ఒకటిగా చెప్పబడింది.

అన్నింటికంటే, మీ గట్ ఆరోగ్యాన్ని ఒకే సమయంలో ఉంచడానికి మరియు అదే సమయంలో ఆరోగ్యకరమైన బరువును కొనసాగిం చడంలో ఇది ఒక గొప్ప మార్గం. అలాగే, ఫైబర్ -రిచ్ ఫుడ్స్ మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ వ్యాసంలో, అవి ఏ ఆహారాలు మరియు ప్రయోజనాలు అని మీరు తెలుసుకోవచ్చు.

**రోజుకు ఎంత ఫైబర్ తినాలి?**

యుఎస్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రకారం 19 మరియు 30 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు ప్రతిరోజూ కనీసం 25-30 గ్రాముల ఫైబర్ అవసరం. ఈ అవసరమైన పరిమాణాన్ని పొందడానికి, మీరు మీ రెగ్యులర్ డైట్లో వివిధ కూరగాయలు, పండ్లు, కాయలు మరియు విత్తనాలను జోడించాలి. మీ రోజువారీ అవసరాలను తీర్చగల మరియు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచే అధిక ఫైబర్ ఉన్న కొన్ని ఆహారాన్ని మీరు తీసుకోవడం చాలా ముఖ్యం.

**ఫైబర్ ఆరోగ్య ప్రయోజనాలు**

వ్యాయామంతో ఆరోగ్యకరమైన శరీరాన్ని పొందడానికి, మీరు సరైన ఫైబర్ - రిచ్ డైట్‌ను అనుసరించాలి. ఫైబర్ ఆహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది, బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది, మలబద్ధకంతో పోరాడుతుంది, గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు మీకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది. మీ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే మంచి ఫైబర్ ఆహారాన్ని తీసుకోవడం మర్చిపోవద్దు.

**ఆపిల్**: మీరు ప్రతిరోజూ ఆపిల్ తింటే, మీరు వైద్యుడిని కలవకుండా ఉండవచ్చు. ఆపిల్ తినడానికి రుచికరమైనది కాదు, దీనికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అధిక ఫైబర్ కారణంగా, బరువు తగ్గడం, జీర్ణ ఆరోగ్యం మరియు గుండె ఆరోగ్యంతో సహా వాటికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మీడియం సైజ్ ఆపిల్‌లో 4.4 గ్రాముల ఫైబర్ మరియు 100 గ్రాముల ఆపిల్‌లో 2.4 గ్రాముల ఫైబర్ ఉంది.

**అవోకాడో**: అవోకాడో విటమిన్ సి, మెగ్నీషియం మరియు అనేక పోషకాలతో కూడిన చాలా ఆరోగ్యకరమైన పండు. ఈ పండులో కార్బోహైడ్రేట్లు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. ఇందులో 100 గ్రాములకు 6.7 గ్రాముల ఫైబర్ లేదా ఒక కప్పు అవోకాడోలో 10 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ చర్మం, జుట్టు మరియు శరీర అద్భుతాలను చేస్తుంది.

**రాస్ప్బెర్రీ**: రాస్ప్బెర్రీ ఆహ్లాదకరమైన రుచి యొక్క అదనపు ప్రయోజనాలతో చాలా పోషకమైనది. ఇందులో విటమిన్ సి మరియు మాంగనీస్ పోషకాలు ఉన్నాయి. ఒక కప్పు కోరిందకాయలలో 8 గ్రాముల ఫైబర్ లేదా 100 గ్రాములకు 6.5 గ్రాములు ఉంటాయి. అలాగే, ఇవి మీకు పొటాషియంను అందిస్తాయి. ఇది హృదయనాళ పనితీరుకు చాలా అవసరం మరియు రక్తపోటును తగ్గిస్తుంది. రాస్ప్బెర్రీలోని ఒమేగా-3 కొవ్వు అమ్లాలు స్ట్రోక్ మరియు గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి. రాస్ప్బెర్రీ ఆరోగ్యకరమైన ఎముకలు మరియు రక్తంలో చక్కెరను సాధారణీకరించడానికి సహాయపడుతుంది.

**జామ కాయ**: జామకాయలో విటమిన్-సితో పాటు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటిని పెంచడంతో పాటు డయాబెటిస్ వారికి చాలా ఆరోగ్యకరమైనది.

**పప్పులు** : పప్పులు చౌక ధరలకు సులభంగా లభిస్తాయి. కూరగాయలు మరియు సూప్‌లతో సహా అనేక విధాలుగా వీటిని తయారు చేయవచ్చు. కాయధాన్యాలు పోషకాలు మరియు ప్రోటీన్లతో సమృద్ధిగా ఉంటాయి. కాయధాన్యాలు సూప్ చాలా మంది వ్యాయామం ఔత్సాహికులకు చాలా ఇష్టమైనది. ఒక కప్పు వండిన కాయధాన్యాలు 100 గ్రాములకు 13.1 గ్రా లేదా 7.3 గ్రాముల ఫైబర్ కలిగి ఉంటాయి.

**బఠానీలు** : బఠానీలు ఎండిన మరియు ఒలిచిన విత్తనాలతో తయారు చేయబడతాయి. వీటిని రకరకాలుగా ఉడికించాలి. ఫైబర్ కంటెంట్ పరంగా, వండిన బఠానీలలో 16.3 గ్రాముల ఫైబర్ లేదా 100 గ్రాములకు 8.3 గ్రాముల ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి మరియు ఎక్కువగా తినకుండా నిరోధించడానికి ఫైబర్ అధికంగా ఉన్న ఈ ఆహారాన్ని జోడించండి.

# లవంగాలలో తేనె కలిపి తీసుకుంటే!



లవంగాలలో తేనె కలిపి తీసుకుంటే మీ శరీరానికి ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో తెలుసా? శతాబ్దాలుగా మన సాంప్రదాయ వైద్యంలో తేనెను ఉపయోగిస్తున్నారు. ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న తేనెను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

శతాబ్దాలుగా మన సాంప్రదాయ వైద్యంలో తేనెను ఉపయోగిస్తున్నారు. ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న తేనెను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, మీరు ఎప్పుడైనా లవంగాలతో తేనెను సేవించారా? తేనె మరియు లవంగాలను కలిపి తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు.

తేనెలాగే లవంగాల్లోనూ ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. తేనె మరియు లవంగాలను కలిపి తింటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. మీరు తేనె మరియు లవంగాలను కలిపి తినడానికి కొన్ని ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి.

**జలుబు, జ్వరాన్ని నయం చేస్తుంది** : లవంగాలు మరియు తేనె కలిసి సహజ దగ్గు సిరప్‌గా పనిచేస్తాయి మరియు వాటి యాంటీ వైరల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాల వల్ల దగ్గు మరియు జలుబులను నయం చేయడంలో సహాయపడతాయి.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది**: త్వరగా బరువు తగ్గాలంటే తేనె, లవంగాలు కలుపుకుని తినాలి. ఇది జీవక్రియను పెంచు తుందని చెబుతారు, కాబట్టి మీరు బరువు తగ్గడానికి ప్రతిరోజూ ఉదయం తాగవచ్చు.

**కంటిశుక్లం నయం చేస్తుంది**: లవంగాలు మరియు తేనె సాంప్రదాయకంగా నోటి పూతల చికిత్సకు ఉపయోగిస్తారు. లవంగాల పొడిని తేనె, పసుపు కలిపి పేస్టులా చేసి పుండ్ల మీద రాయాలి.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది**: తేనె మరియు లవంగాలలో యాంటీ-ఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి, కాబట్టి తేనె మరియు లవంగాలను కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.

**కాలేయానికి మంచిది**: తేనె మరియు లవంగాలు తీసుకోవడం కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తారు. ఈ కలయికను తీసుకోవడం వల్ల కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయ పడుతుంది, ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**గొంతు ఆరోగ్యానికి మంచిది**: గొంతునొప్పి వంటి సమస్యలున్నప్పుడు లవంగాలు, తేనెల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. లవంగాలు మరియు తేనెలో యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి నొప్పి మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

# ఉసిరికాయతో సైడ్ ఎఫెక్ట్ కూడా ఉన్నాయా?



చిన్నగా కనిపించే ఉసిరికాయలో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉసిరికాయలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఉసిరికాయను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఉసిరిలో విటమిన్ సితో పాటు కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఉసిరికాయను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కానీ ఉసిరిని అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అందుకే ఉసిరిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఉసిరికాయను తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. మీరు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నట్లయితే.. ఉసిరి ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఉసిరికాయలో యాంటీవెయిల్ గెయిన్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు పెరగడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

ఉసిరికాయ తినడం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరికాయలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు.. గుండె సంబంధిత వ్యాధుల ప్రమదాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిక్ పేషెంట్లకు కూడా మేలు చేస్తంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఉసిరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని తినడం వలన జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. ఆహారంలో ఉసిరిని తీసుకోవడం వలన చర్మం ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఉసిరికాయ తినడం వలన జుట్టుకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఉసిరిలోని మూలకాలు జుట్టు ఒత్తుగా, దృఢంగా తయారు అవుతుంది. దాంతో పాటు జుట్టు రాలే సమస్య కూడా తగ్గుతుంది.

**ఉసిరితో ఈ సమస్యలు కూడా?**

అయితే, ఉసిరికాయ తినడం వలన ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో అంతే స్థాయిలో సమస్యలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా కొందరు వ్యక్తులు ఉసిరికాయను తినకడూదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తపోటుతో బాధపడుతున్న రోగులు ఉసిరిని అధికంగా వాడకూడదు. అలాగే, మధుమేహం మందులు తీసుకునే వ్యక్తులు కూడా ఉసిరిని ఎక్కువగా తినకూడదు. కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నట్లయితే ఉసిరిని ఎక్కువగా తీసుకోవడం మానేయాలి. ఉసిరిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మలబద్ధకం, అసిడిటీ సమస్యలు వస్తాయి.

# స్ట్రాబెర్రీతో ఉపయోగాలు



స్ట్రాబెర్రీని అందరు అమితంగా ఇష్టపడుతుంటారు. దీనిని తినేందుకు చాలా మంది ఆసక్తి చూపుతుంది. చూడగానే తినాలనిపించేలా ఉంటుంది. మనలో చాలా మంది దాని తీపి, పుల్లని రుచికి ఆకర్షితులవుతారు. ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఇందులో ఉన్నాయి. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించడంలో ఈ పండు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే ఈ రోజుల్లో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు చాలా మంది పెరిగిపోతున్నారు. ప్రస్తుత జనరేషన్‌లో యుక్తవయస్సు ఉన్న వారి నుంచి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యలు అధికంగా అవుతున్నాయి. అయితే చిన్న వయస్సులోనే గుండెకు సంబంధిత వ్యాధులు తలెత్తడం ఆందోళన కలిగిస్తుంది. అయితే స్ట్రాబెర్రీతో ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది.

**ఈ పండులో ఉండే పోషకాలు ఏవంటే :**

ఇందులో విటమిన్-C ఎక్కువగానే ఉంటుంది. తేకాకుండా యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలోని అనేక సమస్యలను దూరం చేయడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఇది గుండె జబ్బుల సమస్యల నుంచి గట్టెక్కిస్తుంది.

**స్ట్రాబెర్రీతో అద్భుతమైన ప్రయోజనాలు ఏవంటే :**

1. క్యాన్సర్ చికిత్స, క్యాన్సర్ నివారణ లక్షణాలు స్ట్రాబెర్రీలలో ఉన్నాయి. ఇది క్యాన్సర్‌ను నిరోధించడంలో మీకు సహాయ పడుతుంది.

2. దంతాలపై ఉండే పసుపు పొరను తొలగించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దానిలో ఎంజైములు ఏర్పడకుండా చేస్తుంది.

3. ఇందులో పొటాషియం అనేది అధిక సంఖ్యలో ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

4. స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో పాలీఫెనాల్స్ సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. ఈ సమ్మేళనాలు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావ వంతంగా ఉంటాయి.

5. స్ట్రాబెర్రీలో ఫైబర్‌తో పాటు అనేక విధాలుగా పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో నీరు కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**స్ట్రాబెర్రీలను ఎలా తినాలి?**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం స్ట్రాబెర్రీలను సలాడ్ లేదా పెరుగుతో కలిపి తినవచ్చు. ఇది కాకుండా వాటిని అల్పాహారం సమయంలో కార్న్‌ఫ్లేక్స్ లేదా ఓట్స్‌లో కూడా చేర్చవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు ఈ పండును నేరుగా తినవచ్చు. కొంతమంది షేక్స్ లేదా స్మూతీస్ తయారు చేసి తింటారు. అయితే దీనిని తయారు చేయడంలో చక్కెర కలిపితే, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు, అలాగే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని సూచిస్తున్నారు.

# బ్లాక్ హెడ్స్ కు టమాటా ట్రీట్మెంట్



చాలా మంది ముఖంపై బ్లాక్ హెడ్స్ సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ముక్కు, బుగ్గలు, కంటి కింద భాగం, నుదురు, గడ్డం వంటి భాగాల్లో ఈ బ్లాక్ హెడ్స్ వస్తుంటాయి. జిడ్డు చర్మం ఉన్న వారిలో ఈ సమస్య మరింత వేధిస్తుంది. చర్మంపై డస్ట్, మురికి, మృత కణాలు పేరుకుపోతాయి. వీటిని ముఖంపై సరిగ్గా క్లీన్ చేసుకోకపోతే బ్లాక్‌హెడ్స్‌లా తయారవుతాయి. బ్లాక్ హెడ్స్ వల్ల ఎలాంటి హాని జరగదు కానీ వీటి వల్ల ముఖం అందవిహీనంగా కనిపిస్తుంది. అయితే వీటిని తొలగించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.

దీంతో బ్యూటీ పార్లర్‌లకు క్యూ కడుతూ ఉంటారు. స్క్రబర్, ఫేస్ క్లీన్ అప్, స్ట్రిప్స్ వంటివి చేయించుకుంటారు. అయితే ఇవన్నీ ఖర్చుతో కూడుకున్నవి. ఎలాంటి ఖర్చు లేకుండా ఇంట్లో దొరికే వాటితో చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే.. ఈజీగా బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకోవచ్చు. దీంతో డబ్బు కూడా ఆదా అవుతుంది. బ్లాక్ హెడ్స్ తొలగించుకునేందుకు ఈ చిట్కా మీకు బాగా హెల్ప్ చేస్తుంది. కేవలం తక్కువ పదార్థాలతో తక్కువ సమయంలోనే బ్లాక్‌హెడ్స్‌ని తొలగించుకోవచ్చు. మరి అవేంటి? వాటితో ఎలా బ్లాక్‌హెడ్స్‌ని తొలగించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ స్క్రబ్ కి కవాల్సిన పదార్థాలు:**

టమాటా,పంచదార. ఎలా ఉపయోగించాలి:

ఒక టమాటాను అడ్డంగా కట్ చేసుకుని పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఓ చిన్న గిన్నెలో ఒక స్పూన్ పంచదారను తీసుకోండి. ఇప్పుడు ఆ టమాటా ముక్కను పంచదారలో అద్ది బ్లాక్ హెడ్స్ ఉన్న చోట రుద్దాలి. ఇలా నిమిషం పాటు చేయాలి. ఆ తర్వాత ఐదు నిమిషాల పాటు బాగా ఆరనివ్వాలి. తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకు ఓ సారి చేస్తూ ఉంటే బ్లాక్ హెడ్స్ ను ఈజీగా తొలగించుకోవచ్చు. టమాటా డీ టానింగ్ కోసం బాగా పనిచేస్తుంది. పంచదార లేకుండా కేవలం సగం కోసిన టమాటాతో ముఖంపై రుద్ది పావుగంట తరువాత నీటితో కడిగితే ఫేస్ మొత్తం అందంగా కనిపిస్తుంది.

# ఇలాంటి ఆపిల్స్‌ని అస్సలు కొనొద్దు



ఆరోగ్యంగా ఉండేందుకు రోజుకి ఓ యాపిల్ తీసుకోవడం మంచిది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కొంతమంది వీటిని బ్రేక్‌ఫాస్ట్‌లో తింటారు. ఆపిల్స్‌లో ఫైబర్, విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ శరీరాన్ని అనేక సమస్యల నుండి కాపాడతాయి. అలాగే, ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. అయితే, సరైనవి తింటేనే ఆరోగ్యానికి చాలా మంచిది.

**ఆపిల్ పరిమాణం..** మీరు మంచి రుచిగా ఉండే ఆపిల్స్ తినాలనుకుంటే వాటిని కొనేటప్పుడు అవి చిన్న పరిమాణంలో, సాధారణ బరువు ఉండేలా చూడండి. ఎందుకంటే, పెద్దగా ఉండే యాపిల్స్ చెడిపోయే అవకాశం ఉంది. అదే విధంగా, ఎక్కువగా బరువుగా ఉండే ఆపిల్స్ కూడా మంచివి కాదని గుర్తుపెట్టుకోండి.

**రంగు..** సాధారణంగా ఎరుపు, లేత పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఆపిల్స్ దొరుకుతాయి. చాలా మంది రెడ్ కలర్ ఆపిల్స్‌కి అట్రాక్ట్ వాటిని కొంటుంటారు. కానీ, లేత ఎరుపు, ఆకపచ్చ, మిక్స్ కలర్ ఆపిల్స్ రెడ్ కలర్ ఆపిల్స్ కంటే తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకుపచ్చ ఆపిల్స్ పచ్చిగా ఉంటాయి. అవి కాస్త పుల్లగా ఉంటాయి. పసుపు రంగులో ఉండేవి తియ్యగా ఉంటాయి. జ్యూస్‌కి బాగుంటాయి.

**వాసన..** వాసన కూడా ఆపిల్స్ బాగున్నాయో లేదో తెలుసుకోవడానికి హెల్ప్ చేస్తాయి. స్వీట్ ఆపిల్ అయితే మంచి వాసన వస్తుంది. వాసన సరిగా రాకపోతే కొనకూడదు. అయితే, కొన్ని సందర్భాల్లో యాపిల్ వాసన చూసి రుచిని గెస్ చేయడం కూడా కష్టమే.

**తాకి చూడడం..** ఓ పండు బాగుందా లేదా అనేది వాటిని చూసి తీసుకోవచ్చు. వాటిని తాకినప్పుడు గీతలు, చారలు కనిపిస్తాయి. అదే విధంగా కనిపించని మచ్చలు కూడా వాటిని తాకినప్పుడు కనిపిస్తాయి. కాబట్టి అలాంటి వాటిని కొనొద్దు.

# క్రీమ్ బిస్కెట్స్ తింటున్నారా ?



క్రీమ్ బిస్కెట్లలో కొవ్వు, కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఈ కారణంగా వీటిని తింటే బరువు పెరుగుతారు. అంతేకాకుండా రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.

క్రీమ్ బిస్కెట్ల కారణంగా బరువు పెరగడంతో పాటు శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా పెరుగుతాయి. ఫలితంగా గుండెపోటు, రక్తపోటు సంభవించే అవకాశం పెరుగుతుంది.

క్రీమ్ బిస్కెట్ల నిల్వ కోసం వీటి తాయారీలో బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీయానిసోల్, బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీటోల్యూన్ అనే రెండు పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి మానవ శరీరానికి చాలా హానికరం.

అలాగే ఉప్పగా ఉండే క్రీమ్ బిస్కెట్లను తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. ఇంకా ఇందులోని సోడియం కార్బొనేట్ బీపీ సమస్యలకు దారితీస్తుంది.

బిస్కెట్లను ప్రాథమికంగా పిండితో తయారు చేస్తారు. ముఖ్యంగా మైదాతో తయారు చేసే క్రీమ్ బిస్కెట్లలో కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. కార్బోహైడ్రెడ్స్ ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకోవడం వల్ల గుండెలో మంట, డయాబెటీస్ సమస్యలు ఎదురవుతాయి.

# మాను రూపంలో మాటు వేసిన మృత్యువు



భార్య కాలినొప్పితో బాధపడుతుండటంతో వైద్యుడికి చూపించేందుకు తీసుకెళ్తున్న భర్తను ఓ మోడువారిన చెట్టు రెప్పపాటులో బలి తీసుకుంది. వారి కోసమే కాచుకొనుందా అన్నట్లు ఆ దంపతులు ద్విచక్రవాహనంపై ఆసుపత్రి ఆవరణలోకి రాగానే ఒక్కసారిగా మీద పడింది. ఈ ఘటనలో భార్య కూడా తీవ్రంగా గాయపడ్డారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటన చూపరులను ఉలికిపాటుకు గురి చేసింది. నెల రోజుల క్రితమే ఎండిపోయిన ఆ వృక్షాన్ని ముందే తొలగించి ఉంటే ఒకరి ప్రాణాలు నిష్కారణంగా పోయేవి కాదని.. కనీసం ఇటీవల వర్షాలకు మొదళ్లు పెకలించుకుని వచ్చినప్పుడైనా స్పందించి ఉంటే ఆ ఉపాధ్యాయురాలికి ఇంత శోకం మిగిలేది కాదని అక్కడున్న వారు చెప్పుకోవడం గమనార్హం. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేటలోని తూంకుంట పట్టణంలో నివసించే సరళాదేవి బొల్లారంలోని త్రిశూల్ పార్కు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఆమె కాలినొప్పికి చికిత్స నిమిత్తం భర్త రవీంద్ర(52)తో కలిసి ద్విచక్రవాహనంపై కంటోన్మెంట్ ఆసుపత్రికి బయలుదేరారు. ఆసుపత్రి ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా పక్కనున్న తురాయి చెట్టు కుప్పకూలింది. రవీంద్ర ఛాతీపై కాండం పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఆయన తన వెనుకున్న సరళాదేవి మీద పడటంతో ఆమె నేలపైపడ్డారు. దీంతో తల, వెన్నుపూస, కాళ్లకు గాయాలయ్యాయి. ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. కొద్ది క్షణాల ముందు అదే చెట్టు కింద నుంచి వచ్చిన వారు ఈ ఘటనను చూసి వణికిపోయారు. భర్త చనిపోయిన విషయం తెలియక ఆసుపత్రిలో ఆయన క్షేమ సమాచారాన్ని అడుగుతున్న సరళాదేవి పరిస్థితిని చూసి బంధువులు, తోటి ఉపాధ్యాయులు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్‌నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. రెండు వారాల క్రితమే ఆసుపత్రిలోని ప్రమాదకర వృక్షాలను నరికి వేయించినట్లు వైద్యులు ఆయనకు వివరించడం గమనార్హం.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా అమ్మవారి శాంతి హోమం, అభిషేకాలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకవర్గం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు వైశాఖ మాసం 4వ పౌర్ణమి బుధవారం సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధులలో మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. నగర సంకీర్తన,గోపూజ, ప్రదక్షిణలు,అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నవకలశ స్నపనము, కార్యక్రమము, నీరాజన మంత్ర పుష్పములు వైభవంగా నిర్వహించారు, తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు. రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి శాంతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో శంకరాచార్య విరాజిత సౌందర్యలహరి హైదరాబాద్ వారిచే కొండూరి పద్మావతి ఉపన్యాసం భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నృత్యాభినయంతో "భళా" అనిపించిన చిన్నారులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పురుషోత్తపురంలోని సరస్వతి నృత్య కళామందిర్ ఆధ్వర్యంలో ఆహుతుల సమక్షంలో ప్రదర్శించిన విభిన్న నృత్యంశాలు నటరాజమూర్తికి నృత్య నీరాజనాలు అర్పించాయి. నాయుడుతోట దరినున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా నృత్య గురువు కిలపర్తి బాలసరస్వతి నిర్దేశకత్వంలో 85 మందికి పైగా ప్రవర్ధమాన బాల నర్తకిలు సద్గురు అన్నమయ్య, నాదయోగి త్యాగయ్య రచించిన కృతుల్ని చూడ చక్కని రూప లావణ్యాలతో ప్రదర్శించారు. తొలుత పుష్పాంజలి... మూషికవాహనతో గణేశుని ధ్యానించి అనంతరం బ్రహ్మ కడిగిన పాదం... ముద్దుగారే యశోద... అదిగో అల్లదిగో.... తందనాన... కృతులకు బాలాజీ హై ఫీల్డ్స్ పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని సమయమంత్రి శ్రీ వెంకట ఉర్మి, వైష్ణవి, రితిక, గాయత్రి, అక్షయ, నేహ, భవ్య, లోహిత, భువన, ప్రసన్న, లావణ్య తదితరులు కనబరిచిన హావబావ విన్యాసాలు, లయాత్మక పద ఘటనలు వారి ప్రతిభను వేదికపై ఆవిష్కరించాయి. శ్రీనివాస కళ్యాణం, నవదుర్గ స్తోత్రం.... రామ రామ... జానపద నృత్యాలు... తిల్లానా... అంశాలు నయన మనోహరంగా సాగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలయ ధర్మకర్త డాక్టర్ సనపల వెంకట పార్వతీశం మాట్లాడుతూ నృత్య గురు బాల సరస్వతి శిష్య బృందం సమర్పించిన నృత్య కదంబం కళాభిమానుల్ని రంజింప చేసిందని ప్రశంసించారు.

# బంగ్లాదేశ్ ఎంపీ మృతదేహం కోల్‌కతాలో గుర్తింపు



కోల్‌కతా: వైద్యచికిత్స నిమిత్తం బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చిన ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ కొద్దిరోజుల క్రితం అదృశ్యమయ్యారు. అయితే ఆయన మృతి చెందినట్లు బుధవారం వ్యక్తిగత కార్యదర్శి అబ్దుర్ రవూఫ్ వెల్లడించారు. కోల్‌కతాలోని న్యూటౌన్‌లోని ఖాళీ ఇంట్లో ఆయన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. గత ఎనిమిది రోజులు పశ్చిమ బెంగాల్ పోలీసులు, బంగ్లాదేశ్ అధికారులు ఆయన కోసం గాలిస్తున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం బంగ్లాదేశ్ అధికార పార్టీ అవామీ లీగ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ చికిత్స నిమిత్తం పశ్చిమ బెంగాల్ వచ్చారు. దర్శనా సరిహద్దు ద్వారా మే 12న బారానగర్‌లోని తన స్నేహితుడు గోపాల్ బిశ్వాస్ ఇంట్లో బసచేశారు. వెంటనే వస్తానంటూ రెండు రోజుల తర్వాత ఇంటి నుంచి బయటకు వెళ్లారని సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. కానీ, ఆయన ఎంతసేపటికీ తిరిగిరాకపోవడంతో స్నేహితుడితో పాటు బంగ్లాదేశ్‌లోని ఎంపీ కుటుంబ సభ్యులు ఫోన్లు చేశారు. ఎవరి కాల్స్‌కు ఆయన సమాధానం ఇవ్వలేదు. మే 14 నుంచి ఆయన ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది. దాంతో వెంటనే బిశ్వాస్ కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజీమ్ కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని బంగ్లా ప్రధాని షేక్ హసీనా దృష్టికి తీసుకెళ్లారు. మరోపక్క భారత్‌లోని దౌత్యవేత్తలకు సమాచారం ఇచ్చారు. నాటి నుంచి గాలిస్తుండగా.. ఈ రోజు ఆయన మృతదేహం లభ్యమైంది. అయితే, అది హత్య అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అజీమ్ ఫోన్‌లో బంగ్లాదేశ్ సిమ్‌తో పాటు భారత్ సిమ్ కూడా ఉంది. రెండు నంబర్లు పనిచేయకపోవడంతో ఆయన జాడ గుర్తించడం ఆలస్యమైంది. ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో నిన్న ఎంపీ కుమార్తె ముమ్తారిన్ ఫిర్దౌస్ ఫిర్యాదు చేశారు. ఆ దేశ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ ఒకరు మాట్లాడుతూ.. ఆ నేత ఫోన్ కొన్నిసార్లు స్విచ్ఛాఫ్, స్విచ్ఛాన్ అవుతోందన్నారు. అయితే ఆయన్ను కాంటాక్ట్ అవడం మాత్రం సాధ్యం కాలేదన్నారు. జెనైదా-4 నియోజకవర్గానికి అజీమ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడుసార్లు ఎంపీగా గెలిచారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఈనెల 24వ తేదీ నుండి పకడ్బందీగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహించాలి అనిజిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి పేర్కొన్నారు. వెబ్ ఎక్స్ ద్వారా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ అధికారి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాల్లో ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే జూన్ 1వ తేదీ వరకు ఉదయం 9:గంటల నుండి మధ్యాహ్నం 12: గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాసే సమయం మధ్యాహ్నం 2.30గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలలో మొదటి సంవత్సరం విద్యార్థులు , రెండవ సంవత్సరం విద్యార్థులు మొత్తం 14804 విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. వీరి కోసం 20 పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశారు .ప్రశ్నాపత్రాలు, రహస్య సామాగ్రిని భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద, వాటిని పరీక్షా కేంద్రాలకు తరలించేటప్పుడు, పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో ఫ్లయింగ్ స్క్వాడులు ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు ఎవరు గుమికూడకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ను గట్టిగా అమలు చేయాలన్నారు

పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసేలా గట్టిగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్నాపత్రాల పంపిణీలోను, జవాబు పత్రాలు తపాలా కార్యాలయానికి చేరవేయడంలో కావలసినన్ని వాహనాలను రవాణా శాఖ సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పొత్తిళ్లలో నిద్రిస్తున్న చిన్నారి అదృశ్యం




సత్తుపల్లి: తల్లి పొత్తిళ్లలో పడుకున్న 11 నెలల చిన్నారి అదృశ్యమైన సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం కలకలం రేపింది. చిన్నారి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జయమ్మ కాలనీకి చెందిన వానరాసి జంపన్న, దుర్గ దంపతులు వారం క్రితం బతుకుదెరువు కోసం తమ కుమారుడు సాయిదేవాన్షును తీసుకుని సత్తుపల్లికి వలసవచ్చారు. స్థానిక గుడిపాడు రోడ్డు శివారులోని ప్రైవేటు భూముల్లో దేరా వేసుకుని అందులో తలదాచుకుంటున్నారు. జంపన్న గ్యాస్ పొయ్యిలను బాగు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో దుర్గ నిద్ర లేచి కుమారుడికి పాలు ఇచ్చి.. దుప్పటి కప్పి పడుకోబెట్టింది. ఒంటి గంటకు తిరిగి లేచి చూసేసరికి గుడారంలో అతడు కన్పించలేదు. చుట్టుపక్కల డేరాలు వేసుకున్న వారి వద్దకు వెళ్లి ఆరా తీశారు. స్థానికులతో కలిసి ఆ ప్రాంతం మొత్తాన్ని జల్లెడపట్టారు. అయినా ఆచూకీ లభించలేదు. తమ కుమారుడిని గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఉండొచ్చని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ టి.కిరణ్ నేతృత్వంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. తాము నివాసం ఉండే ప్రాంతానికి గత నాలుగైదు రోజులుగా సాయంత్రం సమయంలో ఓ కారు వస్తోందని, అందులో ఓ వ్యక్తి రాత్రి వరకు ఉండి వెళ్లిపోతున్నాడని, అతడే రెక్కీ చేసి చిన్నారిని కిడ్నాప్ చేసి ఉండొచ్చని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ ఎరుకుమాంబ అమ్మవారికి పంచామృతాభిషేకం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసి 27వ వార్డు దొండపర్తిలో వెలసిన స్వయంభు శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి నీ దక్షణ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ దర్శించుకున్నారు. ముందుగా ఆశీలమెట్ట సంపత్ వినాయక దర్శనం అనంతరం అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆయన స్వహస్తాలతో పంచామృత, మామిడి పళ్ళ రసాల అభిషేకంతో పసుపు నీళ్లు, పాలుతో అమ్మవారిని సేవించారు. నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. శిరస్సులేని అమ్మవారి దర్శనం ఇక్కడ ప్రత్యేకతకాగా ప్రతి బుధవారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పసుపు నీళ్ళు అమ్మవారికి అభిషేకం చేయడం ఇక్కడి విశేషం. విశాఖపట్నం ప్రజలు సుఖశాంతులతో తులతూగాలని, మళ్లీ జగనన్న రామరాజ్యంలో త్వరలో మంచి రోజులు రానున్నాయని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన సినీ నటుడు వెంకటేష్ అభిమాన సంఘం అధ్యక్షుడు గుమ్మడి మధు కుటుంబం ఆర్థిక పరిస్థితిని దృష్టి లో పెట్టుకొని ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేసి కార్యక్రమం ఖర్చుల నిమిత్తం 45000 రూపాయల నగదును వారి కుటుంబానికి అందజేశారు..ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు చందు మాట్లాడుతూ వెంకటేష్ అభిమానిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మధు అర్ధాంతరంగా రోడ్ ప్రమాదం లో మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. సంఘ సేవా కార్యక్రమాల్లో ముందుండే మధు వ్యాపారం లో ఆర్థికంగా నష్టపోయారని, మధు కుటుంబానికి మా సాయం అవసరం అవడం దురదృష్టకరమని చెపుతూ.. ఇబ్బందుల్లో వున్న అభిమానుల్ని ఆదుకోవడానికి ఆర్థిక సహాయన్ని అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేస్తూ.. మధు కుటుంబాన్ని ఆదు కోవడానికి మరికొన్ని అభిమాన సంఘాలు కూడా ముందుకొచ్చాయి అని చెప్పారు.. ఈసందర్భంగా వారి కుటుంబసభ్యులు మాట్లాడుతూ అభిమాన సంఘాల్లో తిరుగు తున్నందుకు మధు మీద కొప్పడే వారిమని ఐతే అదే అభిమాన సంఘం ఈ రోజు ఆర్థికంగా సహాయం చేయడానికి రావడం చాలా గొప్ప విషయమని చెపుతూ గ్రూప్ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలోపి.చందు ,గాజువాక రాంబాబు, ఒంపోలు రాయి వెంకట రమణ,వడ్డాది పచ్చిపాలా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి కుమార్తె నుంచి భరణం

ఇండౌర్: తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు కోరే కుమార్తెకు కన్నతల్లి ఆలనాపాలనా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంటుందని మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ కోర్టు స్పష్టం చేసింది. వయోధికురాలైన మాతృమూర్తికి జీవన వ్యయం కింద భరణం చెల్లించాలని కుమార్తెను ఆదేశిస్తూ అదనపు ప్రిన్సిపల్ జడ్జి మాయా విశ్వలాల్ తీర్పు వెలువరించారు. 78 ఏళ్ల తల్లికి 55 ఏళ్ల కూతురు ఏకైక సంతానం. కొవిడ్ విజృంభణ సమయంలో ఇంటి నుంచి కూమార్తె తరిమివేయడంతో ఆ వృద్ధురాలు కోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పనిచేసిన పిటిషనర్ భర్త 2001లో మరణించారు. ఆ తర్వాత తల్లిని తన ఇంట్లో ఉండాల్సిందిగా కుమార్తె ఆహ్వానించింది.

ఆమెతో వారసత్వ ఆస్తి అయిన ఇంటిని విక్రయించేలా చేసింది. తండ్రి భవిష్య నిధి ఖాతాలోని డబ్బునూ తీసుకుంది. 2020 మార్చిలో కొవిడ్ వల్ల ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు తల్లిని చిత్రహింసలు పెట్టి ఇంట్లో నుంచి తరిమేసింది. కుమార్తె చీరల దుకాణం నడుపుతూ నెలకు రూ.22,000 వరకు ఆదాయం ఆర్జిస్తోందని పిటిషన్‌లో వృద్ధురాలు పేర్కొంది. దాంతో తల్లిని పోషించగల స్తోమత కుమార్తెకు ఉందని కోర్టు తేల్చింది. వృద్ధురాలికి నెలకు రూ.3,000 చొప్పున భరణం చెల్లించాలని కుమార్తెను ఆదేశించింది.

## ఆధ్యాత్మికతకు నిలయం దక్షిణ నియోజకవర్గం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆధ్యాత్మికతకు కేరాఫ్‌గా దక్షిణ నియోజకవర్గం విరాజిల్లుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. పూర్ణమార్కెట్ లో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని 35 వార్డు నాయకులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే 41వ వార్డులో జ్ఞానపురం ఎర్నిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్ని మతాలు, కులాలు కలిసి ఉండే భారతదేశంలో మాదిరిగా దక్షిణ నియోజకవర్గానికి ప్రత్యేకత ఉందన్నారు. దేవుని ఆశీస్సులతో ప్రజల దీవెనలతో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావాలని, వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించాలని ఆరాధించినట్లు వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు.

## జూన్ 2 నుంచి మోత మోగనున్న టోల్ గేట్ ఛార్జీలు



జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 2 నుంచి పెరగను న్నాయి.

ఏటా ఏప్రిల్ 2న ఈ ఛార్జీల ను పెంచుతారు. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ పెంపు ను వాయిదా వేయాలని ఎన్‌హెచ్‌ఏఐని ఎన్నికల సంఘం ఆదేశించింది.

ఎన్నికలు ముగియడంతో జూన్ 2 నుంచి టోల్ ఛార్జీలను సగటున 5శాతం పెంచి వసూలు చేయనున్నారు.

## పరవాడలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ లో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. గతంలో ఆంజనేయస్వామి గుడి వద్ద యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ లైన్స్ క్లబ్ వారి ఆర్థిక సహాయంతో బస్ షెల్టర్ నిర్మించారు. కానీ నేడు ఆంజనేయస్వామి గుడి శిథిలా వ్యవస్థలో చేరడంతో వాటిని పూర్తిగా తొలగించి పునర్నిర్మాణం చేపట్టే పనుల్లో పెద్దలు ఉన్నారని తెలిసింది. గుడి పనులు పూర్తి కాకపోవడంతో ప్రతిరోజు విద్యార్థులు, ప్రయాణికులు బస్ కొరకు వందల కొలది ప్రయాణికులు ఎండలో నిలబడి ఎదురు చూడాల్సి వస్తుందని, వృద్ధులు, పిల్లలు బస్టాప్ లో నిలుచోటానికి ఇబ్బందులు. పడుతున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. కావున పెద్దలు గ్రామ ప్రజలను, ప్రయాణికుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరగా బస్ షెల్టర్ నిర్మించే ప్రయత్నం చేపట్టాలని కోరుతున్నారు.

## బీచ్ పారా ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగ క్రీడాకారుని సత్కరించిన ఎంపి సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయక రావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం సోమిదేవిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగ క్రీడాకారుడు అన్నం గణేష్ చైనాలో జరిగే వరల్డ్ బీచ్ పారా ఒలింపిక్స్ వాలీబాల్ పోటీలలో ఎంపికైన నేపథ్యంలో బుధవారం పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ వారి క్యాంపు కార్యాలయం నందు గణేష్ ను శాలువా తో అభినందించి అనంతరం ఎంపీ సత్యవతి మాట్లాడుతూ చైనా లో జరిగే పోటీల్లో పాల్గొని విజయం సాధించి మన జిల్లా కీర్తిని పెంచే విధంగా మెడల్స్ సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్ రాయవరం మండలం వైస్సార్సీపీ నాయకులు కొణతాల శ్రీనివాస్ రావు ,వైస్సార్సీపీ జిల్లా యువజన విభాగ జనరల్ సెక్రటరీ కాండ్రేగుల యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరకు పార్లమెంట్ స్ట్రాంగ్ రూమ్‌ని తనిఖీ చేసిన బీజేపీ ఆరకు పార్లమెంట్ రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత మధ్య ఈ వి ఎం మిషన్లు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పోలీసులు వలయంలో ఉన్న అరకు పార్లమెంట్ ఈ వి ఎం మిషన్లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ ని బుధవారం ఉదయం బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక,డిప్యూటీ కలెక్టర్ వి వి ఎస్ శర్మ తో భద్రతా ఏర్పాట్లు ను కలసి తనిఖీ చేశారు,ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈ వి ఎం మిషన్లు కేంద్ర ప్రభుత్వ బలగాలు, స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారు అని ఆయన తెలిపారు, రాష్ట్రంలో కొన్ని చోట్ల కేంద్ర ప్రభుత్వం బలగాలు తో భద్రత కల్పించినా రాష్ట్ర ఇంటిలిజెన్స్ వర్గాలు ద్వారా కేంద్ర ప్రభుత్వంకి నివేదిక లో అసాంఘీక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు, రాష్ట్ర ఇంటిలిజెన్స్ వర్గాలు ద్వారా తెలుస్తోంది అని అందుకే రాష్ట్రంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు,జూన్ 4 వ తేదీ వరకు పాడేరు లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యడానికి జిల్లా కలెక్టర్ విజయ సునీత కి జిల్లా ఎస్పీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సజావుగా సప్లిమెంటరీ పరీక్షలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈ నెల 24 నుంచి జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.పద్మావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. పదో తరగతి సప్లిమెంటరీ, ఆం.ప్ర.సార్వత్రిక విద్యాపీఠం ( ఓపెన్ స్కూల్ ) నిర్వహించే పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై మంగళవారం డిఆర్ఓ ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని అన్నారు. ఉదయం 09.30గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు జరిగే ఈ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 1,530 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందులో 1,118 మంది రెగ్యులర్ విద్యార్థులు, 412 మంది ప్రైవేటు విద్యార్థులున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 7 పరీక్షా కేంద్రాలను ఎంపికచేయడంతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు, స్క్వాడ్, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పదవ తరగతి మెయిన్ పరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని స్పష్టం చేశారు.

అనంతరం ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై డి ఆర్ఓ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పది పరీక్షలకు 424 మంది, ఇంటర్ పరీక్షలకు 321 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 02.30గం.ల నుంచి సాయంత్రం 05.30గం.ల వరకు పరీక్షలు జరుగుతాయని, జూన్ 10 నుంచి 12వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించబడతాయని వివరించారు. వీటి నిర్వహణ కోసం ఇప్పటివరకు 4 పరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ప్రతీ కేంద్రం వద్ద అధికారులను నియమించడం జరిగిందని ఆమె తెలిపారు. పది సప్లిమెంటరీ పరీక్షలు, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా జరిగేలా ఆయా అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు .

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్. శశి కుమార్, పోలీస్, ఆర్.టి.సి, వైద్యఆరోగ్యం, రవాణా, తపాలా, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంకు సహకరించాలి : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ నగరంతో పాటు జిల్లాలో ప్రశాంత వాతావరణంకు సహకరించాలని ఒకవేళ కేసులు నమోదవుతే వారికి మరిన్ని కష్టాలు ప్రారంభమవుతాయని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అన్నారు. కాకినాడ నగరంతో పాటు జిల్లాలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉందని అందువల్ల ప్రజలు గుంపులుగా గుమ్మిగూడ వద్దని కోరారు. బుధవారం కాకినాడ సూర్య కళామందిరంలో వివిధ రాజకీయ పక్షాలు, కాకినాడ నగర ప్రజలకు ఎన్నికల నియమావళిపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని అంతవరకు ఎవరూ కూడా ఎటువంటి దాడులు, కవ్వింపు చర్యలు, దౌర్జన్యాలకు పాల్పడవద్దని అలాగే సంబరాలు చేసుకొని ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కేసు కనుక తాము నమోదు చేస్తే వారికి మరిన్ని కష్టాలు మొదలవుతాయని ఆ తర్వాత తమ చేతుల్లో ఏమీ ఉండదంటూ చెప్పారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కేసులు నమోదవుతే వాటిని చాలా సీరియస్గా పరిగణిస్తుందని అందువల్ల ఎన్నికల కోసం స్నేహితులను ఇతర పరిచయస్తులను దూరం చేసుకోవద్దన్నారు. ఎవరు గెలిచినా కాకినాడ ప్రజలు ఇచ్చిన తీర్పుగానే కట్టుబడి ఉండి ఆనందం వ్యక్తం చేయాలని సూచించారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో మంచి స్నేహితులు మాదిరిగా కలిసి ఉండాలని ఎస్పి హితవు పలికారు. హద్దు మీరితే కేసులు నమోదు చేస్తామని వాటి వల్ల ముందు కాలంలో సమస్య తీవ్రంగా ఉంటుందని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి కె హనుమంతరావు వివిధ పోలీస్ స్టేషనులకు చెందిన సిఐలు, ఎస్సైలు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 23న శ్రీ క్షేత్రంలో చందనోత్సవం



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ గురువారం నాడు చందనోత్సవం నిర్వహిస్తున్నామని దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి పేర్కొన్నారు . వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి చల్లదనం కోసం ఏర్పాటు చేస్తున్న చందనోత్సవం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ,సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల 30 నిమిషాలు వరకు భక్తులు దర్శించుకోవచ్చని తెలియజేశారు.

## గుంటూరులో పట్టపగలు వ్యక్తి దారుణ హత్య



**గుంటూరు:** గుంటూరు జిల్లాలో పట్టపగలు ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గుంటూరులోని సంజీవయ్య నగర్ మెయిన్ రోడ్ శ్రీనివాస చికెన్ సెంటర్ వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి కంచర్ల దేవనందంను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గత కొంతకాలంగా గుంటూరు నగరానికి దూరంగా జీవన సాగిస్తున్న దేవానందం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ నెలలో నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో దారుణ హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## జాబ్ మేళాలో 50 మంది విద్యార్థులు ఎంపిక




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఆదినారాయణ మహిళా కళాశాలలో బుధవారం జరిగిన జాబ్ మేళాలో 50 మంది మహిళ విద్యార్థులు ఎంపికయ్యారు. మూడు కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని 90 పోస్టులకు ఎంపికలు నిర్వహించారు. ఇందులో 50 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు .. విశాఖపట్నం మద్దిలపాలెం చెందిన మ్యాజిక్ బస్ ఇండియా టెలి కాలర్ పోస్టులకు ఎంపిక నిర్వహించింది.. అలాగే అచ్యుతాపురం యకోహామా టైర్స్ కంపెనీతో పాటు జాబ్ డీలర్ కంపెనీలు వివిధ పోస్టులకు ఎంపికలు నిర్వహించారు ఎంపికలో 90 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 50 మంది ఎంపిక అయ్యారు వీరిని ఆదినారాయణ మహిళా కళాశాల యాజమాన్యం అభినందించింది. కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ అధ్యాపకులు సి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు ..ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ హెచ్ఆర్ నాగచరణ్.. ప్లేస్మెంట్ ఆఫీసర్ రాజు యాకోహామ కంపెనీ హెచ్ ఆర్ నేహా... జాబు డీలర్ హెచ్ఆర్ ట్రైనర్ అనూష ఎం ఐ ఎస్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజా రామ్మోహన్ రాయ్‌కు నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహిళలకు స్వతంత్రం, సాధికారతకు పాటుపడిన రాజారామ్మోహన్ రాయ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కసింకోట మండలం గొబ్బూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రాజా రామ్మోహన్ రాయ్ పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్ దేశంలో మొదటి సామాజిక వేత, సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారన్నారు. బ్రిటిష్ కాలంలో అప్పటి సతీ సహగమనం సాంఘిక దురాచారాన్ని రూపుమాపడానికి కృషి చేశారన్నారు. వితంతు పునర్వివాహానికి మద్దతునిచ్చారని, స్త్రీ విద్యకై బ్రహ్మసమాజం స్థాపించారన్నారు.

ఆంగ్ల విద్యకు అనుకూలంగా దేశంలో ఆంగ్ల విద్యా విధానానికి కృషి చేశారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న అందరికీ స్వీట్స్ పళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొంతిన చిరంజీవి అచ్చేర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వైనంశెట్టి రమణారావు, తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉల్లింగల రమేష్ కసింకోట మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకు నాయుడు, గొంతెన సూకరాజు మండల కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ బుద్ధా శ్రీను, పచ్చికొర శ్రీను, మళ్ల బాబు, పాల సంఘం అధ్యక్షుడు పప్పల అప్పారావు. గ్రామ పార్టీ అధ్యక్షులు వీపీఎస్ నాయుడు, బొద్దపు గోపి సాయి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# రద్దీ వేళ రైళ్లు రద్దు తగదు ... కాండ్రేగుల వెంకరమణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నిర్వహణ పనులు (ట్రాఫిక్ బ్లాక్) పేరుతో ఎక్కువ సంఖ్యలో రైళ్లను తరచూ రద్దు చేస్తుండడంతో రైల్వే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ రైల్వే బోర్డుకు బుధవారం లేఖను ఆయన పంపారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అత్యాధునిక వ్యవస్థ కలిగిన రైల్వే శాఖ ఏడాదిగా నిర్వహణ, ఆధునికీకరణ పనులు పేరుతో డిమాండ్ ఉన్న రైళ్లు రద్దు చేస్తుందని, సీజన్, ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకోకుండా రైళ్ల రద్దు, దారిమళ్లింపులు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. రైల్వే ప్రయాణికుల హక్కులను కాలరాసే విధంగా రైల్వే అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏ పనికైనా రైల్వే సిటిజన్ ఛార్టర్ ప్రకారం నిర్దేశిత గడువు ఉంటుందని, అయితే దానిని త్రోసిపుచ్చి ఏడాది పొడవునా రైల్వే ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

విజయవాడ నుంచి విశాఖపట్నం మధ్య నడిచే సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో ప్రతి రోజూ పెద్దసంఖ్యలో ఉద్యోగులు, వ్యాపారులు ... ఏలూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం, అన్నవరం, విశాఖపట్నం వరకు వెళు తుంటారు. ఈ రైలును గత కొంత కాలంగా నిర్వహణ పనుల పేరుతో రద్దు చేస్తుండడం విచారకరమన్నారు. ఇది ద్వారకా తిరుమల చిన వెంకన్న దర్శనానికి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేదన్నారు. గుంటూరు, రాయగడ మధ్య నడిచే రైలును కూడా ఇలాగే ఆపేశారన్నారు. హౌరా మార్గంలో రైళ్లు ఎప్పుడూ రద్దీగా నడుస్తాయని, రిజర్వేషన్ కూడా సీజన్, అన్ సీజన్‌తో సంబంధం లేకుండా 4 నెలల ముందే బుక్ చేసుకుంటారని విజయవాడ, బిట్రగుంట మధ్య నడిచే రైళ్లదీ ఇదే పరిస్థితన్నారు. సాధారణ రోజుల్లో విజయవాడ నుంచి లక్ష మంది వరకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా వేసవి సెలవుల్లో ఇది రెట్టింపవుతుందని, ఈ సమయంలో సర్వీసులు ఆపేయడం ఎంత వరకు సబబని వెంకటరమణ ప్రశ్నించారు. అదే విధంగా దక్షిణ మధ్య, తూర్పు మధ్య రైల్వే డివిజన్లలోని బ్రాంచి లైన్లలో కూడా ప్రయాణికులు నరకయాతన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గాలు ఉదయం, సాయంత్రం వేళల్లో ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థుల రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు.

నిత్యం రద్దీగా, ప్రయాణికులకు అనుకూలంగా ఉండే మచిలీపట్నం-విశాఖ ఎక్స్‌ప్రెస్ (17219), గుంటూరు-విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17239), గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్ (17243), తిరుపతి-విశాఖ డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్ (22708), విశాఖ-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ (17220), విశాఖ-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ (17240), రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ (17244), విశాఖ-తిరుపతి డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్ (22707), విశాఖ-గుంటూరు డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22701), గుంటూరు-విశాఖ డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22702), రాజమండ్రి-విశాఖపట్నం (07466), విశాఖ-రాజమండ్రి (07467) రైళ్లను రైల్వే శాఖ తాజాగా రద్దు చేయడం సమంజసం కాదని కాండ్రేగుల వెంకటరమణ ధ్వజమెత్తారు. తక్షణం ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైళ్లను పునరుద్దరించాలని రైల్వే బోర్డుకు వ్రాసిన లేఖలో ఆయన డిమాండ్ చేశారు.

# నా వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి: స్వాతి మాలివాల్



తన వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్ ఆరోపించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ తనపై దాడికి పాల్పడ్డారంటూ మాలివాల్ ఆరోపణలు చేశారు. ఈ అంశం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. తాజాగా, స్వాతి మాలివాల్ ఎక్స్ వేదికగా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కొందరు పార్టీ నేతలు తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఫొటోలు లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత నుంచి నిన్న తనకు ఫోన్ కాల్ వచ్చిందని... తనపై అభ్యంతకర ఆరోపణలు చేయాలని చెబుతూ పార్టీలో అందరిపై ఒత్తిడి పెరుగుతున్నట్లుగా ఆయన తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. తన వ్యక్తిగత ఫొటోలను లీక్ చేసేందుకు కుట్రలు జరుగుతున్నట్లు కూడా చెప్పారన్నారు. తనకు మద్దతుగా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలిసిందన్నారు.

తనకు వ్యతిరేకంగా మీడియా సమావేశాలు నిర్వహించే బాధ్యతలు కొందరికి, సోషల్ మీడియాలో ట్వీట్లు చేసే బాధ్యత ఇంకొందరికి అప్పగించినట్లుగా తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. కానీ, వేలమంది సైన్యాన్ని దింపినా తాను ఒంటరిగా ఎదుర్కొంటానని మాలివాల్ అన్నారు. నిజం తన వైపే ఉందన్నారు. తాను ఆత్మగౌరవ పోరాటం ప్రారంభించానని... న్యాయం జరిగే వరకు పోరాడుతానని వ్యాఖ్యానించారు.

# పర్సా సత్యన్నారాయణ వర్ధంతి సభ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేసిన కార్మికోద్యమ నేత పర్సా సత్యన్నారాయణ అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ కొనియాడారు.

జగదాంబ వద్ద నండూరి ప్రసాదరావు భవనంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పర్సా సత్యన్నారాయణ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పర్సా సత్యన్నారాయణ సింగరేణిలో గుమస్తాగా పనిచేస్తూ అందులో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ స్థాపించిన వ్యక్తి పర్సా అన్నారు. పరిశ్రమ స్థాయి నుండి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారని గుర్తుచేసారు. దేశంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడంలో ఆయనకాయనే సాటి అన్నారు. సింగరేణి బొగ్గు కార్మికుల సమస్యలతో పాటు నివాసప్రాంతాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అధ్యయనం చేసి పరిష్కారానికి కృషి చేసారన్నారు. విశాఖపట్నంలో హిందూస్థాన్ షిప్‌యార్డు, ఆంధ్రాయూనివర్శిటీ, నాటి బిహెచ్‌పివి వంటి ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారమార్గం చూపేవారన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టాలు, కార్మిక హక్కులు అమలు కోసం ఉద్యమాలు చేపట్టారన్నారు. నేడు కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలపై నిఖరంగా పోరాడటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళని అన్నారు.


## అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు వై. తులసి మరణానికి సిఐటియు సంతాపం



విశాఖపట్నం: అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్‌కు అధ్యక్షులుగా పనిచేసిన వై.తులసి నిన్న గుండెపోటుతో మరణించారు. ఆమె మరణానికి సిఐటియు జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై గత ప్రభుత్వ హాయాంలో, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారన్నారు. 2023 డిసెంబరులో ప్రారంభమై 42 రోజులు పాటు జరిగిన సమ్మెకు నాయకత్వం వహించడంతో పాటు అనేక కార్మిక, ఉద్యోగ, ప్రజా సంఘాల మద్దతును కూడగట్టడంలో ఆమె మంచి కృషి చేసారన్నారు. ఆమె మరణం యూనియన్‌కే కాక మొత్తం కార్మికవర్గానికే తీరని లోటు అని అన్నారు. తులసి సంతాప సభలు అంగన్వాడీ అన్ని క్లస్టర్లలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మణి, ఎస్.జ్యోతీశ్వరరావు, బి.జగన్, ఎం.సుబ్బారావు, పి.వెంకటరెడ్డి, యు.రామస్వామి, యు.రాజు, పి.అనసూయ, బి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో స్నానానికి వెళ్లి బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో 5 ఏళ్ల బాలిక మృతి



మన దేశంలో అత్యంత అరుదుగా వచ్చే వైరస్‌లు, బ్యాక్టీరియాలు, ఇన్ఫెక్షన్లు.. చాలా వరకు కేరళలోనే వెలుగుచూస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో అరుదైన వ్యాధి కేరళలో ఓ 5 ఏళ్ల బాలిక ప్రాణాలు తీసింది. బ్రెయిన్ ఈటింగ్ అమీబా కారణంగా తాజాగా ఓ బాలిక చనిపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. అత్యంత అరుదైన నైగ్లేరియా ఫౌలేరీ అమీబా వల్ల ఆ బాలిక మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ నైగ్లేరియా ఫౌలేరీ అమీబాను సాధారణంగా మెదడును తినే అమీబాగా కూడా పిలుస్తారు. ఇది ఒక అరుదైన మెదడు ఇన్ఫెక్షన్ ప్రైమరీ అమీబిక్ మెనింగో ఎన్సెఫాలిటిస్‌తో కొన్ని రోజుల పాటు ఆస్పత్రిలో పోరాటం చేసిన బాలిక చివరకు ఓడిపోయింది.

కోజికోడ్‌లోని ఫద్వా అనే బాలికకు ఈ అరుదైన వ్యాధి సోకగా.. గత కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి తుది శ్వాస విడిచింది. చెరువులో స్నానానికి వెళ్లిన తర్వాత ఆమెకు ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబా సోకింది. బాలిక అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు మే 13 వ తేదీన ఆస్పత్రికి తరలించారు. అప్పటినుంచి ఇన్‌స్టిట్యూడ్ ఆఫ్ మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్‌లో చికిత్స పొందుతున్న ఫద్వా.. వారం రోజుల పాటు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబా ఇన్ఫెక్షన్‌కు వాడే మిల్టెఫోసిన్ అనే ఔషధం ఆమెకు అందించే సమయానికే ఫద్వా పరిస్థితి పూర్తి గా క్షీణించిందని డాక్టర్లు తెలిపారు.

మొదట మే 1 వ తేదీన ఆ బాలిక తన బంధువులతో కలిసి వారి ఇంటికి సమీపంలో ఉన్న మూన్నియూర్ సరస్సులో స్నానానికి దిగింది. ఆ తర్వాత మే 10 వ తేదీన మరోసారి స్నానం చేసింది. ఆ తర్వాత బాలికకు జ్వరం, తలనొప్పి, వాంతులు రావడంతో స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయినప్పటికీ సమస్య ఏంటో గుర్తించక పోవడంతో మే 12 వ తేదీన చెలారిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాక.. లక్షణాలు ఎక్కువ కావడంతో కోజికోడ్‌లోని మరో ఆస్పత్రికి తరలించారు. చివరికి కొన్ని రోజులపాటు ఆమె చికిత్స తీసుకుంటూనే పరిస్థితి తీవ్రంగా విషమించి చనిపోయింది. అయితే బాలికతోపాటు మరో నలుగురు వ్యక్తులు కూడా చెరువులోకి దిగినా వారికి ఏమీ కాలేదని డాక్టర్లు తెలిపారు.

ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబాను..అమీబిక్ మెనింజైటిస్ లేదా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ అని కూడా పిలుస్తారు. ఈ మెదడు తినే అమీబా.. నైగ్లేరియా ఫౌలెరీ అమీబా వల్ల సోకే అరుదైన, ప్రాణాంతక వ్యాధి అని డాక్టర్లు తెలిపారు. కలుషితం అయిన నీటిలో ఉండే ఈ అమీబా.. మనిషి ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశించి మెదడులో నివాసం ఏర్పాటు చేసుకుంటుంది. ఆ తర్వాత క్రమక్రమంగా మెదడును తినడం ప్రారంభిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ సోకిన రెండు వారాల తర్వాత వాసన కోల్పోవడం, తలనొప్పి, మెడ దృఢత్వం కోల్పోవడం, కాంతిని చూడలేకపోవడం, వికారం, వాంతులు, దిక్కుతోచని స్థితి, మగత, మూర్ఛలు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబా సోకిన వ్యక్తికి వెంటనే సరైన చికిత్స అందించకపోతే చనిపోయే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. గతంలో కూడా కేరళలో ఈ వ్యాధి సోకింది. 2017లో ఒకసారి.. 2023లో మరోసారి ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబా కేసులు బయటపడ్డాయి.

# ఫ్లిప్కార్ట్ ఆడియో: ప్రతి బడ్జెట్ & శైలి కోసం మీ వన్-స్టాప్ షాప్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆడియో ప్రపంచంలో, మీ అవసరాలకు తగినట్లుగా సరైన పరికరాన్ని కనుగొనడం ఒక సవాలుగా భావించవచ్చు. మీరు ప్రీమియం సౌండ్ని కోరుకునే సంగీత ప్రేమికులైనా, గేమర్ అయినా లేదా నమ్మదగిన రోజువారీ ఇయరబడ్ల కోసం వెతుకుతున్న వారైనా, మేము మీకు కావాల్సినది అందిస్తాము. సాటి లేని విలువ మరియు నమ్మశక్యం కాని డీలతో టాప్ బ్రాండ్ల నుండి ఆడియో ఉత్పత్తుల యొక్క విస్తృత ఎంపిక ఇక్కడ ఉంది. ఇందులో నో- కాస్ట్ ఈఎంఐ అవకాశాలు మరియు ప్రత్యేకమైన అఫర్లు ఉన్నాయి. దీని ద్వారా జీవితపు తరహా ఆడియో అనుభవాలు ప్రతిఒక్కరికీ అందుబాటులో ఉంటాయి. ప్రత్యేకంగా చేసిన ఎంపికలో మునిగిపొండి, మీ బడ్జెట్లోనే, ఫ్లిప్కార్ట్ మాత్రమే ఖచ్చితమైన ఆడియో సహచరుడిని కనుగొనండి.

శబ్దం నుండి తప్పించుకోండి: ఫ్లిప్కార్ట్లో అత్యుత్తమ ఏఎన్‌సీ ఎంపికలు చేసుకోండి రియల్ మి ఎయిర్ 5, వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2, సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ వంటివి వున్నాయి

మీరు సంగీతం లేదా కాల్ల లో మునిగిపోవాలని చూస్తున్నట్లయితే, రియల్ మి ఎయిర్ 5, వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2, సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్.... ప్రత్యేక ఎంపికగా నిలుస్తాయి. వీటిలో శక్తివంతమైన నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీ ఉండటం వల్ల అద్భుతమైన ఎంపికలుగా నిలుస్తాయి. వద్దనుకునే శబ్దాలను నిశబ్దం చేయడానికి నాయిస్ క్యాన్సిలేషన్ను అందరూ గొప్పగా చెప్పుకుంటారు - రియల్ మి ఎయిర్ 5 ప్యాక్ లో 50డిబి, దాని తర్వాత సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ 42డిబి, మరియు వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2 2518 వద్ద ఉన్నాయి. రియల్ ఎయిర్ 5 38 గంటలు, సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ 35.5 గంటలు మరియు వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2.36 గంటల బ్యాటరీ జీవితం తో మిమ్మల్ని ఆనందపరుస్తాయి. అదనంగా, రియల్మీ ఎయిర్ 5 లో లీనమయ్యే ఆడియో కోసం డాల్బీ అట్మోసు కూడా కలిగి ఉంది. ఈ ఇయర్బడు సంగీత ప్రియులు మరియు కమ్యూనికేషన్ ఔత్సాహికులను సంతృప్తిపరిచే శ్రవణ ప్రయాణం కోసం టెక్ మరియు సౌండ్ ఇంజనీరింగ్ను మిళితం చేస్తాయి.

రియల్మీ ఎయిర్ 5ని ఫ్లిప్కార్ట్లో రూ.2,999కి కొనుగోలు చేయవచ్చు. వన్ ప్లస్ నార్డ్ బడ్స్ 2ని ఫ్లిప్కార్ట్లో రూ. 2,499కి కొనుగోలు చేయవచ్చు, సిఎంఎఫ్ బై నథింగ్ బడ్స్ 42 డిబి యాక్టీవ్ నాయిస్ క్యాన్సిలేషన్ ను ఫ్లిప్కార్ట్లో రూ.1,999కి కొనుగోలు చేయవచ్చు.

ఆస్వాదిస్తూనే వుండండి, నిమిషాల్లో ఛార్జ్ చేయండి: బోట్ ఎయిర్డోప్స్ 200 ప్లస్ & బౌల్ట్ జెడ్40 ప్రో బోట్ ఎయిర్ డోప్స్ 200 ప్లస్ & బౌల్ట్ జెడ్40 ప్రో తో ఇబ్బందులు లేని వినోదాన్ని ఆస్వాదించండి. ఇవి 100 గంటల ప్లేబ్యాక్ తో వస్తాయి, గేమింగ్ మారథాన్ సెషన్లు, మూవీ బింగ్స్ లేదా ప్రయాణంలో అంతులేని ప్లేలిస్టుకు అనువైనవి. దీని యొక్క బీస్ట్ మోడ్తో లీనమయ్యే రీతిలో, సమకాలీకరించబడిన ఆడియో మరియు కేవలం 5 నిమిషాల ఛార్జ్‌తో 60 నిమిషాల ప్లేబ్యాక్ ను అందించే ఏఎస్ఏపీ ఛార్జ్‌తో గేమర్ ను ఎయిర్ డోప్స్ 200 ప్లస్ ఆకర్షిస్తుంది.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# కార్యకర్తల కష్టాన్ని మరవను : వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జరిగిన ఎన్నికల్లో పార్టీ కోసం ఎండనక, వాననక రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికీ మరవనని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో బుధవారం కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ కార్యకర్తల మధ్యలో ఉంటూ వారి సమస్యను తన సమస్యగా భావిస్తూ ఈ ఐదు సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజాదర్బార్ల ద్వారా వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ నేనున్నానంటూ ధైర్యం కల్పించామన్నారు.

ఈ ఎన్నికల్లో నేను ప్రచారాలకు బిజీగా ఉంటే మిగతా కార్యక్రమాలలో వెనకుండి సహకరించిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మాజీ కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవ వైవిధ్య ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలి అని కృష్ణా విశ్వవిద్యాలయం విశ్రాంత కులపతి సుంకరి రామకృష్ణారావు కోరారు. శనివారం ఉదయం విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా ఏక్షన్ ఎయిడ్ సంస్థ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్‌వర్క్ అమలుకు మద్దతు ఇవ్వడం ద్వారా జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి కృషి చెయ్యాలి అని కోరారు.

జీవవైవిధ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ 10 మొక్కలు నాటి పెంచే కార్యక్రమాన్ని మొదలెట్టాలని కోరారు. ప్రభుత్వాలు, స్థానిక ప్రజలు, స్థానిక కమ్యూనిటీలు, ప్రభుత్వేతర సంస్థలు, చట్టసభ సభ్యులు, వ్యాపారులు, వ్యక్తులు జీవవైవిధ్య ప్రణాళిక అమలుకు మద్దతునిచ్చే మార్గాలను మెరుగు పరచడానికి ప్రోత్సహించాలన్నారు.

ఎవిఎన్ డిగ్రీ కాలేజ్ జువాలజీ లెక్చరర్ అర్చన మాట్లాడుతూ సముద్రం మన భవిష్యత్తు ఆహార కేంద్రం అన్నారు. సముద్ర జీవరాశిని కూడా కాపాడటం మన బాధ్యత అన్నారు. విద్యార్థులను జీవవైవిధ్య పరిరక్షణ లో ప్రధాన భూమిక వహించేందుకు మనమంతా కృషి చెయ్యాలి అని అన్నారు. జీవ వైవిధ్య వనరులు మనం నాగరికతలను నిర్మించే మూల స్తంభాలు అని గుర్తించాలి అన్నారు. చేపలు దాదాపు 3 బిలియన్ల ప్రజలకు 20 శాతం జంతు ప్రోటీన్‌ను అందిస్తాయని అన్నారు. మానవుల ఆహారంలో 80 శాతానికి పైగా మొక్కల ద్వారానే లభిస్తోందని వివరించారు.

నడుపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ హరిత విద్యార్థులను తయారు చేస్తున్నాను అని చెప్పడానికి గర్వంగా అనిపించిందన్నారు. విద్యార్థులను జీవవైవిధ్య పరిరక్షణ ప్రణాళిక లో భాగస్వాములు చేస్తున్నామన్నారు.

సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ రాష్ట్రంలో 14 వేల మంది విద్యార్థులను గ్రీన్ అంబాసిడర్స్ గా శిక్షణ ఇచ్చామన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం సాంప్రదాయ మొక్కల ఆధారిత మందులపై ఆధారపడుతున్నారని వివరించారు.

ఏక్షన్ ఎయిడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశం నలుమూలలా తమ సంస్థ పనిచేస్తోంది అన్నారు. ప్రధానంగా వల్నరబుల్ కమ్యూనిటీ తో తాము పని చేస్తున్నామని వివరించారు. పర్యావరణ పరిరక్షణ, క్లైమేట్ చేంజ్ ఇంపాక్ట్, విపత్తుల సమయంలో బాధితులకు చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో మురళీ నగర్ గార్డెనింగ్ ప్రతినిధులు ఉదయ్ కుమార్, మళ్ళ సరిత, యువ సేవ సంస్థ ప్రతినిధి హరి, పీపుల్స్ పవర్ సంస్థ ప్రతినిధి భాస్కర్, ప్రముఖ ఉపాధ్యాయురాలు పంతులు లలిత, ఎస్ ఎఫ్ ఎస్ విద్యా సంస్థ ఉపాధ్యాయులు శివ లక్ష్మి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధులు కృష్ణకుమారి, ఇందు తదితరులు మాట్లాడారు.


Authorised
System Solution Provider for
VOLTAS
A TATA Enterprise


Md. Ibrahim Khaleel
M: 094402 11943

9 Planet Solutions
HVAC - VRF PROJECTS SALES & SERVICES
Our Services that will make you cool

Head Office
Plot No.P-58, Flat No.101, Taj Residency
Ashok Vihar Colony, Upparpally,
Hyderabad-500030, Telangana State,
E: 9planetsolutions2009@gmail.com

Branch Office
#13-2-18/4,Anthony Nagar,
Beside St.Anthony's High School,
Maharanipeta,Visakhapatnam-530002
Andhra Pradesh.


# కొత్తరకం కరోనా వైరస్‌పై ఆందోళన వద్దు



**చెన్నై:** సింగపూర్‌లో తాజాగా వ్యాపిస్తున్న కొత్త రకం కరోనా వైరస్, రాష్ట్రంలో ఇదివరకే వ్యాపించిన జేఎన్1 రకం వైరస్ రూపాంతరమేనని, అందువల్ల కొత్త రకం వైర్‌సతో భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్యశాఖ ప్రకటించింది. రాష్ట్రంలో రెండేళ్లుగా కరోనా వ్యాప్తి పూర్తిగా నియంత్రణలోకి వచ్చింది. ప్రస్తుతం చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పట్టు, కోయంబత్తూర్, తిరుప్పూర్, ఈరోడ్ తదితర జిల్లాలకు చెందిన 14 మంది మాత్రమే కరోనా స్వల్ప లక్షణాలతో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, సింగపూర్ దేశంలో కొత్త రకం కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా, ఒకే వారంలో 26,000 మందికి ఈ లక్షణాలు నిర్ధారణ అయ్యాయి. దీంతో, ఈ కొత్త రకం వైర్‌సను నియంత్రించేలా ప్రజలందరూ తప్పకుండా మాస్కులు ధరించాలని ఆ దేశ ప్రభుత్వం ఆదేశించింది. తమిళనాడు-సింగపూర్ మధ్య పారిశ్రామికంగా, వాణిజ్య పరంగా మంచి సంబంధాలుండడంతో వందలాదిమంది తరచూ ప్రయాణిస్తుంటారు.

ఈ కారణంగా రాష్ట్రంలోనూ కొత్త రకం కరోనా వైరస్ ప్రబలే అవకాశముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఆరోగ్యశాఖ డైరెక్టర్ సెల్వవినాయగం మాట్లాడుతూ... సింగపూర్‌లో ప్రస్తుతం వ్యాపిస్తున్న కేపీ.1, కేపీ2 రకానికి చెందిన కరోనా వైర్‌స అని, ఒమైక్రాన్ జేఎన్1 తరహాలోనే ఈ వైర్‌స రూపాంతరం చెందాయని తెలిపారు. రాష్ట్రంలో జేఎన్1 రకం కరోనా వైరస్ లక్షణాలు ఫిబ్రవరిలోనే కనుగొన్నామన్నారు. అందువల్ల ఆ దేశంలో వ్యాపిస్తున్న కొత్త రకం వైరస్ ప్రభావం రాష్ట్రంలో ఉండే అవకాశం లేదన్నారు. కొత్త రకం వైరస్ వ్యాప్తిపై ప్రజలు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. కానీ, ముందస్తు జాగ్రత్తగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం, ఇతర వ్యాధులున్న వారు, వృద్ధులు మాస్క్ ధరించడం తదితరాలు పాటిస్తే మంచిదని ఆయన తెలిపారు.

# పకడ్బంధీగా పరీక్షలు



**విజయనగరం:** ఈ నెల 24వ తేదీ నుంచి జరగనున్న పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. పదోతరగతి, ఇంటర్, ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు, డిఇఇసెట్ నిర్వహణపై తన ఛాంబర్‌లో బుధవారం సమీక్షించారు. పరీక్షలకు చేస్తున్న ఏర్పాట్లను ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, మాల్ ప్రాక్టీస్ జరగకండా చర్యలు తీసుకోవాని ఆదేశించారు. దీనికోసం ఎంపిడిఓలు, తాశిల్దార్లతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జెరాక్స్, నెట్ సెంటర్లను మూసి వేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల స్ట్రాంగ్ రూములవద్ద పటిష్ట భద్రత కల్పించాలని, వాటిని తరలించేటప్పుడు తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాలను ముందుగానే తనిఖీ చేసి, అన్ని వసతులూ కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, ఆర్టీసి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు, అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఆయా ప్రభుత్వ శాఖలు కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్, ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ, డివిఇఓ ఎస్.భీమశంకర్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిఇసి సభ్యులు ఎం.సత్యనారాయణ, కె.అప్పారావు, ఎన్.రామకృష్ణ, అసిస్టెంట్ కంట్రోలర్ టి.సన్యాశిరాజు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

**24 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్ష ఉదయం 9.30కి మొదలై మధ్యాహ్నం 12.45 వరకు జరుగుతుంది. మొత్తం 4210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 2482 మంది బాలురు, 1728 మంది బాలికలు ఉన్నారు. వీరికోసం జిల్లా వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాలకు 19 మంది ఛీఫ్ సూపరింటిండెంట్‌లను, 19 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 185 మంది ఇన్విజిలేటర్లును ఏర్పాటు చేస్తున్నారు.

**24న డిఇఇ సెట్**

ఈ నెల 24వ తేదీన డిఇఇ సెట్ జరుగుతుంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే ఈ పరీక్ష కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో, స్థానిక జెఎన్‌టియు జంక్షన్ సమీపంలోని సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో నిర్వహిస్తారు. మొత్తం 256 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు.

**జూన్ 1 నుంచి ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ**

ఓపెన్ స్కూల్ పదోతరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1 నుంచి 8 వరకు జరుగుతాయి. ఆయా తేదీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటలు వరకు జరిగే ఈ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పదోతరగతి పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, 548 మంది రాయనున్నారు. ఇంటర్ పరీక్షలకు 3 పరీక్షా కేంద్రాల్లో 664 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, ఒక డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 65 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీరికి ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 10 నుంచి 12 వరకు జరుగుతాయి.

**24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ**

ఈ నెల 24 నుంచి 31 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు 14,904 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 7927 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం 42 పరీక్షా కేంద్రాల్లో, మొదటి సంవత్సర పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు, రెండో సంవత్సర పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు జరుగుతుంది. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, మరో అదనపు ఛీఫ్ సూపరింటిండెంట్‌ను నియమించారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 500 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-05-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
9393949345, 8074541283
Compli


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
Office : 99487 49799. Arilova : 73825 85777 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676